RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 142 | మంగళవారం, జులై 9, 2024 | పేజీలు : 4

### ట్రాఫిక్ ఫ్రీ సిటీకి సర్వే షురూ

హైదరాబాద్ : నగరం న లుమూలాల శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఇక్కట్లు లేకుండా ఉ ండేందుకు ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థను ప ట్టాలెక్కించడానికి ప్రభుత్వం స న్నాహాలు చేస్తోంది. మెట్రో రైలు తరహాలో కాలుష్య రహితంగా ఉండే రవాణా వ్యవస్థలను అం దుబాటులోకి తీసుకు రావాలని ప్రభు త్వం సంకల్పించింది. దానికి అనుగుణంగానే మహానగరాన్ని దాని శివారు ప్రాంతాల్లో స మగ్ర పట్టణ ప్రజా రవాణా ప్రణాళికను అ భివృద్ధి చేయడమే లక్ష్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) చర్యలు చేపడుతోంది. విదేశాలను తలపించేలా ఆధునిక ప్రజా రవా ణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావాలన్నది ప్రభుత్వం సంకల్పం.

## బిఆర్ఎస్ నుంచి మరో వికెట్ డౌన్

: రేవంత్ తో ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి భేటి



హైదరాబాద్ : ఇప్పటికే ఆరుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు హస్తం తీర్థం పుచ్చుకోగా తాజాగా మరోవైపు బీఆర్ఎస్‌కు చెందిన మరో ఎమ్మెల్సీ కారు పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నారు.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి కాసేపటి క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సాగునీరు అందించే నెట్టెంపాడు, ఆర్డీఎస్ ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్సీ కోరినట్లు వార్తలు వస్తున్నాయి.. అయితే పార్టీని వీడేందుకు చల్లా నేడు రేవంత్ కలిసినట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.. రేపు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో టాక్.

## వైఎస్ఆర్ యాత్ర స్ఫూర్తితోనే... భారత్ జోడో యాత్ర చేశా

: రాహుల్ గాంధీ

- వైఎస్ఆర్ ప్లాన్లు కొన్నిటిని నా యాత్రలో భాగం చేశాం
- వైఎస్ రాజశేఖరరెడ్డికి రాహుల్ గాంధీ నివాళి
- 2003లో ఏపి వ్యాప్తంగా పాదయాత్ర చేసిన వైఎస్ఆర్



న్యూఢిల్లీ : కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు తన 'భారత్ జోడో యాత్ర'కు పార్టీ వెటరన్ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 2003లో ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా జరిపిన పాదయాత్రే ప్రేరణ అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ సోమవారం వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా రాహుల్ గాంధీ ఒక వీడియో సందేశం విడుదల చేస్తూ, ఆయన సిసలైన ప్రజా నాయకుడు అని, ఆయన పట్టుదల, అంకితభావం, రాష్ట్ర, భారత ప్రజల అభ్యున్నతికి, సాధికారత పట్ల నిబద్ధత అనేక మందికి దారి చూపిన కిరణం అని పేర్కొన్నారు. 'నేను వ్యక్తిగతంగా రాజశేఖరరెడ్డీజీ నుంచి ఎంతో నేర్చుకున్నాను. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కాలినడక అయిన నా 'భారత్ జోడో యాత్ర'కు ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా రాజశేఖరరెడ్డీ సాగించిన యాత్రే స్ఫూర్తి. రాజశేఖరరెడ్డీజీ ఎండలో, వానలో, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలతో కలసి నడిచిన దృశ్యాలు నాకు గుర్తే' అని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ తెలిపారు. 'ఆ ఆలోచనలు కొన్నిటిని మేము తీసుకుని మా భారత్ జోడో యాత్రలో మిళితం చేశాం' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ 2022 సెప్టెంబర్ నుంచి 2023 జనవరి వరకు 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల మీదుగా నాలుగు వేల కిలో మీటర్ల మేర భారత్ జోడో యాత్ర సాగించిన విషయం విదితమే. వైఎస్ఆర్ 2003లో ఆంధ్ర ప్రదేశ్‌లో 1400 కిలో మీటర్ల మేర పాదయాత్ర చేపట్టారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టిడిపిని ఓడించి ఆయన 2004లో కాంగ్రెస్‌కు అఖండ విజయం చేకూర్చారు. రాజశేఖరరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ప్రజల కోసం జీవించిన వ్యక్తి అని రాహుల్ కొనియాడారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా రాజశేఖరరెడ్డి 75వ జయంతి సందర్భంగా ఆయనను కొనియాడారు. 'దూరదృష్టి గల నేత రాజశేఖరరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ సంక్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేశారు' అని ఖర్గే పేర్కొన్నారు.


## కవిత డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా



న్యూఢిల్లీ: లిక్కర్ కేసులో కవిత దాఖలు చేసిన డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. లిక్కర్ కేసులో కవిత పాత్ర పై సిబిఐ దాఖలు చేసిన చార్జిషీట్ పరిగణలోకి తీసుకునే అంశంపై శుక్రవారం విచారణ జరపనుంది. దీనిపై గురువారంలోగా కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని జడ్జి కావేరి బవెజా ఆదేశించారు. అలాగే. లిక్కర్ కేసులో కవిత పాత్ర పై వేసిన ఛార్జ్ షీట్ ను కవిత తరపు న్యాయవాది తప్పుపట్టారు. సీబీఐ కేసులో డిఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని కవిత తరపు న్యాయవాది కోర్టును కోరారు. వాదనలు విన్న జడ్జి కావేరి బవెజా శుక్రవారాని పిటిషన్ ను వాయిదా వేశారు. నిర్ణీత వ్యవధిలోగా పోలీసులు, దర్యాప్తు సంస్థలు కేసు విచారణ పూర్తిచేయడంలో విఫలమైతే జ్యుడీషియల్ కస్టడీలో ఉ న్న వ్యక్తికి బెయిల్ పొందే హక్కును క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్ పీసీ) కల్పిస్తోంది. సీఆర్‌పీసీ సెక్షన్ 167(2) ప్రకారం.. నిర్దిష్ట గడువులోగా విచారణ పూర్తిచేసి చార్జిషీట్ దాఖలు చేయడంలో పోలీసులు విఫలమైతే.. బెయిల్ పొందే హక్కు నిందితుడికి ఉంటుంది. అయితే, ఇది కేసు తీవ్రతను బట్టి దర్యాప్తు గడువు వేర్వేరుగా ఉంటుంది. సాధారణంగా నిందితుడిని అరెస్టు చేసిన తర్వాత 24 గంటల్లో విచారణ పూర్తిచేయడం సాధ్యం కాదని పోలీసులు భావిస్తే నిందితుడిని కోర్టులో ప్రవేశ పెట్టి కస్టడీకి కోరాల్సి ఉంటుంది. జడ్జి 15 రోజుల వరకు కస్టడీకి (పోలీస్ లేదా జ్యుడీషియల్) అప్పగిస్తారు. ఆ గడువులోగా కూడా విచారణ పూర్తికాకుంటే కేసు తీవ్రతను బట్టి కస్టడీ గడువును జడ్జి పొడిగిస్తారు. మరణశిక్ష, యావజ్జీవ కారాగార శిక్ష లేదా కనీసం పదేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉన్నకేసుల్లో కస్టడీ గడువు గరిష్ఠంగా 90 రోజులు.. మిగతా కేసుల విషయంలో.. దర్యాప్తు అధికారి.. సంస్థ మరో అత్యవసర కేసును కూడా విచారిస్తుంటే గరిష్ఠంగా 60 రోజుల కస్టడీ విధించవచ్చు.

## పూరి రథయాత్రలో తొక్కిసలాట

పూరి: దేవుళ్లు గర్భగుడి వీడి పురవీధుల్లోకి వచ్చే అత్యద్భుత ఘట్టం ఆవిష్కృతం అయింది. భారత రాష్ట్రపతి ద్రౌ పది ముర్మూ, పలువురు కేంద్ర మంత్రులు, ఒడిషా ముఖ్యమంత్రి ఇతర ప్రముఖులు ఈ రథయాత్రకు విచ్చేసారు. లక్షలాది జనం త రలిరావడం, దేవతామూర్తులను తిలకించేందుకు ఒక్కసారిగా ముందుకు ఉరికిన సందర్భంలో తొక్కిసలాట జరిగింది. దీనితో 400 మంది గాయపడ్డారు. ఒక్కరి పరిస్థితి విషమం గా ఉందని వెల్లడైంది. సముద్రతీర పట్టణం ఆదివారం జనసముద్రమైంది. రథయాత్ర ఆ రంభమై బారా దండా, గ్రాండ్ రోడ్ మీదుగా వెళ్లుతున్న దశలో జనం అదుపు తప్పడంతో తొక్కిసలాటకు దారితీసింది. పరిస్థితిని అతి కష్టం మీద అదుపులోకి తీసుకువచ్చారు. ర థాన్ని లాగే క్రమంలో అంతా పోటీ ప డేందు కు ముందుకు రావడం గందరగోళానికి దా రితీసింది. జగన్నాధుడు, బలభద్రుడు, సుభద్రల విగ్రహాలతో కూడిన వేర్వేరు రథాలు పు రవీధులలో సాగాయి. రెండు రోజుల పాటు ఈ రథోత్సవం సాగుతుంది. 12వ శతాబ్దాని కి చెందిన అత్యంత పురాతనమైన ఈ పూరి క్షేత్రంలో విగ్రహాల పయనం ప్రధాన ఆల యం నుంచి రెండున్నర కిలోమీటర్ల దూరం లో ఉండే గుండిచ ఆలయం వరకూ చేరుకునేందుకు పలు గంటల సమయం పడుతుం ది. స్వామి సోదరుడు బలరాముడితో కలిసి తమ మేనత్త యశోద (స్థానికంగా గుండిచ దేవి) ఆలయానికి వెళ్లి విడిది చేయడం ఈ ర థయాత్ర కీలక అంశం. అక్కడ రథాలు వా రం రోజులు ఉంటాయి. ఎనిమిదో రోజు తిరిగి మునుపటి స్థానానికి చేరుకుంటాయి.



**రథయాత్రలో అపశ్రుతి**

ఒడిశాలోని పూరీలో విశ్వవిఖ్యాత జగన్నా థుడి రథయాత్రలో విషాద సంఘటన జరి గింది. రథం లాగుతుండగా తోపులాట జరి గి ఓ భక్తుడు ప్రాణాలు కోల్పోయాడు. దాదా పు 400మందికి పైగా గాయపడ్డారు. వీరిని ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్స చేస్తున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పూరీ రాజు గజప తి దివ్యసింగ్ దేవ్ రథాల ముందు చెరాపహా రా (చీపురుతో రథాల ముందు ఊడ్చడం) పూర్తిచేశారు.

## మాట తప్పం... మడమ తిప్పం... రుణ మాఫీ చేసి తీరుతాం...

ఉప ముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్: ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పై వెనక్కి తగ్గేది లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క . ఎట్టిపరిస్థితుల్లోనూ రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ 75 జయంతి సందర్భంగా గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భట్టి పాల్గొని మాట్లాడారు. ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున తిరిగి కాంగ్రెస్ లో చేరుతున్నారన్నారని ఈ చేరికల పరిణామమే రాష్ట్ర ప్రభుత్వం బాగా పని చేస్తోందనడానికి నిదర్శనం అన్నారు. ఇక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇవాళ తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధిలో దూసుకుపోతున్నదంటే దానికి వైఎస్ఆర్ హయాంలో చేపట్టిన ఓఆర్ఆర్, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, ఇతర మౌళిక సదుపాయాలే కారణం అన్నారు. వైఎస్ దీర్ఘకాలిక పునాదుల వల్ల ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయన్నారు. వైఎస్ పాలన చిరస్థాయిగా నిలుస్తుందని, వైఎస్ ఆలోచన మార్గంలో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో రాబోయే రెండు దశాబ్దాలు కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం పని చేయడం కోసం వైఎస్ అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు అంతా ఏకం కావాల్సిన అవసరం ఉందని భట్టి అన్నారు. వివిధ కారణాలతో పార్టీకి దూరమైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైఎస్ అభిమానులు, పాత తరం కాంగ్రెస్ నాయకులంతా తిరిగి కాంగ్రెస్ లో చేరాలని ఆయన పిలుపు ఇచ్చారు.

## వైఎస్ఆర్ పాదయాత్రతోనే కాంగ్రెస్ అధికారంలో వచ్చింది: రేవంత్



హైదరాబాద్: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రతోనే గతంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్ ఫొటో ఎగ్జిభిషన్‌ను సందర్శించారు. గాంధీ భవన్ లో రేవంత్ మీడియాతో మాట్లాడారు. వైఎస్ఆర్ స్ఫూర్తితోనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. రాహుల్‌కు వ్యతిరేకంగా వెళ్లే వారు వైఎస్ వారసులు కాదన్నారు. రాహుల్ ప్రధానిని చేస్తేనే పేదలకు సంక్షేమం అందుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ స్ఫూర్తితోనే సంక్షేమం, అభివృద్ధి, మూసీ ప్రక్షాళన చేపడుతామని రేవంత్ రెడ్డి వివరించారు. రాహుల్ పాదయాత్రతోనే పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ప్రశంసించారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసిన వారికి ఛైర్మన్ పదవులు ఇచ్చామని ప్రతికార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. టిపిసిసి అధ్యక్షుడిగా మూడో సంవత్సరాలు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నామని రేవంత్ తెలియాజేశారు.

## సంపాదకీయం

# కీర్తిచక్ర' పొందిన మొదటి సైనికేతరుడు వాడపల్లి...

భారత దేశంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా బహూకరించే అత్యున్నత పురస్కారాలలో 'కీర్తిచక్ర' రెండవది. అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికాధికారులకు మాత్రమే ఇచ్చే ప్రతిష్టాత్మక పురస్కారం అది. అయితే... ఓ సైనికేతర పౌరుడైన వాడిపల్లి వెంకటేశ్వరరావు మొట్ట మొదటి సారిగా ఆ పురస్కారాన్ని పొందడం వెనుక...ఆయన చేపట్టిన పదవీ బాధ్యతలు, అందించిన సేవలు, అన్నింటినీ మించి త్యాగనిరతి కారణాలు. భారతదేశంలో కీర్తిచక్ర పొందిన మొట్టమొదటి సైనికేతర పౌరుడైన వి.వి. రావు గా వాసికెక్కిన వాడపల్లి వెంకటేశ్వరరావు (ఆగష్టు 26, 1963 – జూలై 7, 2008) 1963 ఆగష్టు 26వ తేదీన తూర్పు గోదావరి జిల్లా ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలో వాడపల్లి అప్పలాచార్యులు, సుభద్ర దంపతులకు జన్మించారు. పుట్టిన చోటే ఎస్.ఎస్.సి. వరకు చదివిన ఆయన.. ఎ.పి.ఆర్.జె.సి. నాగార్జున సాగర్ లో ఇంటర్మీడియట్ పూర్తిచేశారు.సివిల్ సర్వీసెస్ లో టాపర్ గా నిలవడమే తన ధ్యేయమని తన సిల్వర్ జూబ్లీ కళాశాల మిత్రులతో వి.వి.రావు చెప్పడం వల్ల అందరూ వి.వి.రావును పేరుతో కాకుండా "టాపర్" అని పిలిచేవారు. వాడ్రేవు చినవీరభద్రుడు కూడా ఆయన సహాధ్యాయి. చిన్నప్పటి నుంచే చదువులో చురుకుగా ఉండే ఆయన.. ప్రవేశ పరీక్ష రాసి, తద్వారా కర్నూలులో వుండే సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎ.గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1983 నుండి 1985 సం.లో హైదరాబాదులోని కేంద్రీయ విశ్వ విద్యాలయంలో రాజనీతి శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. ఆ తర్వాత ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయం నుండి ఎం.ఫిల్ పూర్తి చేశారు. తర్వాత అదే విశ్వ విద్యాలయం నుండి ఆసియా దేశాలతో భారతీయ సంబంధాలు అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ సంపాదించారు. వెంటనే 1990 సంవత్సరంలో సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజరై ఆప్షన్స్ లో ఐ.పి.ఎస్./ఐ.ఎఫ్.ఎస్. లకు అవకాశం వుండగా ప్రపంచ దేశాలతో భారత సంబంధాలపై పరిశోధన ద్వారా మంచి పట్టు వుండడంతో, రిటైర్డ్ హెల్త్ ఎక్స్ టెన్షన్ అధికారి అయిన తండ్రి వాడపల్లి అప్పలాచార్యులు సూచన ద్వారా ఇండియన్ ఫారిన్ సర్వీస్ ను ఎంపిక చేసుకున్నారు. తొలుత ఆయన జర్మనీలోని భారత రాయభార కార్యాలయంలో ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత శ్రీలంక, నేపాల్, భూటాన్, ఇండియా, అమెరికా వంటి దేశాలలో 1990 నుండి 2005 వరకు పనిచేశారు. ఆఫ్ఘనిస్తాన్ లోని రాయబార కార్యాలయంలో పని చేయడానికి చాలా మంది అయిష్టత వ్యక్తం చేయడంతో... ఆ స్థితిలో భారత ప్రభుత్వం ఆ పదవికి వి.వి.రావును నిర్ణయించింది. ప్రభుత్వం తనకు నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను ప్రతిష్టాత్మకంగా, ప్రత్యేకించి సవాలుగా తీసుకొని అక్కడ విధులలో చేరారు. అక్కడి కాబూల్ లోని భారత రాయబార కార్యాలయంలో కన్సులేట్ గా 3 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. ఆఫ్ఘనిస్తాన్ లోని ముఖ్యమైన భాషలలో ఒకటైన "దారి" భాషలో చక్కటి పట్టువున్న వి.వి.రావు భారత్, ఆఫ్ఘన్ ఇరుదేశాల సంబంధాలను, మైత్రీ బంధాన్ని ఇనుమడింప జేశారు. 2008 జూలై 7వ తేదీన కాబూల్ లోని భారత రాయబార కార్యాలయం ముందు జరిగిన తీవ్రవాదుల ఆత్మాహుతి దాడిలో మొత్తం 41 మంది మృతి చెందగా... ఆ దూరదృష్ట అవాంఛిత దుర్ఘటనలో భారత రక్షణ విభాగానికి చెందిన బ్రిగేడియర్ మెహతాతో పాటు మరో ముగ్గురు కార్యాలయ సిబ్బంది మరణించారు. అలా మరణించిన వారితో పాటుగా, భారతీయ దౌత్యవేత్త అయిన 44 యేళ్ళ వాడపల్లి వెంకటేశ్వరరావు కూడా వున్నారు. ఆ విధంగా విధి నిర్వహణలో అసువులు బాసి, అమరులైన ఆయనకు అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికాధికారులకు ఇచ్చే కీర్తిచక్ర పురస్కారాన్ని భారత ప్రభుత్వం ప్రకటించింది. ఆ విధంగా కీర్తిచక్రతో గౌరవించబడిన మొట్టమొదటి సైనికేతర భారతీయుడిగా ఆయన గుర్తింపు పొందారు. వి.వి.రావు పదవికి సమానమైన హోదా కలిగిన భారతీయ సాంస్కృతిక సంస్థ, బ్యాంకాక్ కు డైరెక్టర్ గా పదవీ బాధ్యతలను ఆయన ధర్మపత్ని అయితే... ఓ సైనికేతర పౌరుడైన వాడిపల్లి వెంకటేశ్వరరావు మొట్ట మొదటి సారిగా ఆ పురస్కారాన్ని పొందడం వెనుక...ఆయన చేపట్టిన పదవీ బాధ్యతలు, అందించిన సేవలు, అన్నింటినీ మించి త్యాగనిరతి కారణాలు. భారతదేశంలో కీర్తిచక్ర పొందిన మొట్టమొదటి సైనికేతర పౌరుడైన వి.వి. రావు గా వాసికెక్కిన వాడపల్లి వెంకటేశ్వరరావు (ఆగష్టు 26, 1963 – జూలై 7, 2008) 1963 ఆగష్టు 26వ తేదీన తూర్పు గోదావరి జిల్లా ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలో వాడపల్లి అప్పలాచార్యులు, సుభద్ర దంపతులకు జన్మించారు. పుట్టిన చోటే ఎస్.ఎస్.సి. వరకు చదివిన ఆయన.. ఎ.పి.ఆర్.జె.సి. నాగార్జున సాగర్ లో ఇంటర్మీడియట్ పూర్తిచేశారు.సివిల్ సర్వీసెస్ లో టాపర్ గా నిలవడమే తన ధ్యేయమని తన సిల్వర్ జూబ్లీ కళాశాల మిత్రులతో వి.వి.రావు చెప్పడం వల్ల అందరూ వి.వి.రావును పేరుతో కాకుండా "టాపర్" అని పిలిచేవారు.

# కళలను కళాకారులను ప్రోత్సహించేందుకు కళాభవన్:తెలంగాణ కల్చరల్ ఆర్గనైజర్స్ ఫోరం విజ్ఞప్తి



TELANGANA CULTURAL ORGANIZERS FORUM

TCOF

కళ కోసం... కళాకారుల కోసం

రంగారెడ్డి: గత నెల 27 తేదీన తెలంగాణ కల్చరల్ ఆర్గనైజర్స్ ఫోరం ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నాంపల్లిలో విశ్రాంత ఐఏఎస్ అధికారి, కె.వి.రమణాచారి చేతుల మీదగా లోగో ఆవిష్కరణ చేసుకోవడం జరిగిందని తెలంగాణ కల్చరల్ ఆర్గనైజర్స్ ఫోరం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. తమ పూర్తి లక్ష్యం ఏమిటి అంటే భాగ్యనగరంలో అద్భుతమైన కళా కేంద్రం ఏర్పాటు అయితే అందులో కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం ఉంటుందని అలాంటి కళా సంస్థలు ఉన్న కొన్ని కేవలం వ్యాపార సంస్థలుగా మారాయని అలా కాకుండా ప్రభుత్వపరంగా ఒక మంచి కళా సంస్థ ను ఏర్పాటు చేస్తే అందులో ఎంతోమంది ఔత్సాహిక కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం ఉంటుందని నగరంలో కొన్ని అవార్డులు పొందిన సంస్థలు ఉన్నా, అవి అన్ని కూడా వ్యాపార సంస్థలుగా మారాయని, కళాకారులకు ప్రేక్షకులకు ప్రమాదకరంగా మారాయని అందుకే ప్రభుత్వం దూర దృష్టితో ఆలోచించి మంచి కళా కేంద్రాన్ని హైదరాబాదు నగరంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ కల్చరల్ ఆర్గనైజర్స్ ఫోరం రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ నగరంలో ఉన్న కొన్ని కళా సంస్థలు ఆర్గనైజర్లకు కళాకారులకు ప్రేక్షకులకు చుక్కలు చూపిస్తున్నారని డబ్బులు చెల్లించిన ఏసీలు వేయకపోవడం అలాగే ఫ్యాన్లు వేయకపోవడం వర్షాకాలం వస్తే వరదలు పారే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రభుత్వం దూర దృష్టితో ఆలోచించి మంచి కళా కేంద్రాన్ని ఏర్పాటు చేసి అతి తక్కువ ధరతో కళాకారులు తమ కళలు ప్రదర్శించేందుకు అవకాశం కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కళాకారులకు హెల్త్ కార్డులు అందజేయాలని ఆరోగ్య భీమా ప్రభుత్వపరంగా ఇన్సూరెన్స్ అందజేయాలని వృద్ధ కళాకారులకు పెన్షన్ అందజేయాలని తెలంగాణ కల్చరల్ ఆర్గనైజర్స్ ఫోరం విజ్ఞప్తి చేసింది.

# ఐదు కోట్ల నిధులతో నూతనంగా నిర్మించనున్న ట్రామ కేర్ సెంటర్ కు భూమి పూజ... తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్: కేతేపల్లి మండలం కొర్లపాహడ్ టోల్ వద్ద నూతనంగా నిర్మించనున్న ట్రామ కేర్ సెంటర్ కు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర R&B సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.. నేషనల్ హైవే 70 కిలోమీటర్లు నకిరేకల్ నియోజకవర్గంలోనే ఉంది ఏదైన ప్రమాదం జరిగే తక్షణమే చికిత్స అందించే విధంగా ఈ ట్రామ కేర్ సెంటర్ ను ప్రారంభించడం జరుగుతుంది..మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ :- రూ. ఐదు కోట్ల నిధులతో నిర్మించనున్న ట్రామ కేర్ సెంటర్ నిధులు అందిస్తున్న ADP సంస్థ వారికి ధన్యవాదాలు.. రెండు నెలల్లో ట్రామ కేర్ సెంటర్ నుప్రారంభించుకుందాం 2009 లో హైదరాబాద్, విజయవాడ హైవే నాలుగు లైన్ల రోడ్డును నిర్మాణం చేశాం ఇదే హైవే ని ఈ సెప్టెంబర్ లో ఎక్స్ ప్రెస్ హైవేగా నిర్మాణం చేపడుతున్నాం త్వరలో బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు పనులు పూర్తిచేసి ప్రారంభిస్తాం ఈ ప్రాంత ప్రజలకు మూసి నీరు ను అందిస్తాం ఆగస్టు 15 లోగా రైతులకు 2 లక్షల రుణం మాఫీ చేస్తాం రెండు రాజధానిలను




కలిపే జిల్లా నల్లగొండ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూర్యాపేట ఎస్పి సన్ ప్రీత్ సింగ్ R&B సెక్రటరీ దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర తొలి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పూజర్ల శంభయ్య , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగంపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలి

**- ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

హుజూర్నగర్:
దేశ రైతాంగం పై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ, రైతుల డిమాండ్స్ నెరవేర్చాలని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు కంటి తుడుపులా మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకున్నదని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తున్నట్లుగా నటిస్తూ కాలం వెళ్లబుచ్చుకుంటున్నారని రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించాలని దేశవ్యాప్తంగా రైతులు అనేక ఆందోళనలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి చెవికి ఎక్కడం లేదని, వ్యవసాయాన్ని కార్పొరేటీ కరణ చేసేందుకు నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని, అందుకే మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతాంగం పై రుద్దేందుకు ప్రయత్నించగా, సుమారు ఒక సంవత్సరం పైగా దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనలు జరిపి అనేక మంది రైతులు ప్రాణత్యాగం చేస్తే ఆనాడు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నల్లచట్టాలనిఉపసంహరించుకున్నదని ఆయన గుర్తు చేశారు. దేశంలో నూటికి



80% పైగా ఉన్న రైతులకు న్యాయం చేయలేని వారు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు ఆత్మహత్యల పాలవుతుంటే చోద్యం చూస్తున్న వారు, రైతులను ఆదుకునేందుకు సరైన విధానం రూపొందించలేనివారు, స్వయం ప్రకటిత దేశభక్తులుగా చలామణి కావడం విడ్డూరంగా ఉన్నదని, రాజులు మారారని, రోజులు మారాయని, పాలన చేసే పార్టీలు తరచూ మారుతున్నాయని కానీ మారనిది మాత్రం రైతు ఒక్కడే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, రైతు సంఘం నాయకులు ఊదర వెంకన్న, కొమ్రరాజు వెంకట్, ఇంజం సైదిరెడ్డి,బానోతు రాము నాయక్, ఎస్కే సయ్యద్,యర్ర మాద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పమే ఆయుధం విజయమే లక్ష్యం

**- రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి**



**తాడేపల్లిగూడెం:** సంకల్పమే ఆయుధంగా... విజయమే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. ఏపీ నిట్, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇన్స్పైర్ మనాక్ మెంటర్ షిప్ అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహించనున్న వర్క్షాప్ ను సోమవారం ప్రారంభించారు. ముఖ్య అతిథి డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత, సామాజిక వికాసానికి విద్యే కీలకమని తెలిపారు. ప్రతి విద్యార్థి పరిశోధకుడిగా రాణించాలంటే పాఠశాల విద్య నుంచే బలమైన పునాది ఉండాలన్నారు. బట్టి చదువులు మార్కులు తెచ్చిపెడతాయే గాని విద్యార్థులను మేధావులుగా గుర్తించలేవన్నారు. సృజనాత్మక ఆలోచనలు, కొత్త కొత్త ఆవిష్కరణలు, ప్రాజెక్టులు, స్టార్టప్ లతో విద్యార్థులు మెరవాలని చెప్పారు. శాస్త్ర, సాంకేతిక పరిశోధనలకు గణితం, సైన్స్ ఎంతగానో దోహదపడుతున్నాయని, విద్యార్థులు ఆయా సబ్జెక్టులపై పట్టు సాధించాలన్నారు. విజేతుల వెనుక ఎటువంటి అదృష్టం, తారక మంత్రం ఉండవని, వారి వెనుక చక్కని ప్రణాళిక, అంకితభావం, కఠోర శ్రమ వంటి బ్రహ్మాస్త్రాలు ఉంటాయని వివరించారు. డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.ఆర్.కే శాస్త్రి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రాజెక్టు అసోసియేట్ డాక్టర్ సునీల్ భాస్కర్, ఎస్ సి ఈ ఆర్ టి స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ భాగ్యశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే సబ్జెక్టులపై పట్టు సాధించడంతో పాటు బహుముఖ నైపుణ్యాలను బాల్యం నుంచే అలవర్చుకోవాలని సూచించారు. పరిశోధనల్లో కొత్త శిఖరాలను అధిరోహించాలంటే వినూత్న ఆలోచనలపై దృష్టి సారించాలని వివరించారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ భారత ప్రభుత్వం ఈ ఇన్స్పైర్ అవార్డులకు సంబంధించి రాష్ట్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులను ఎంపిక చేసింది. తమ మార్గదర్శులతో కార్యక్రమానికి హాజరైన విద్యార్థులందరికీ ఆచార్యులు బ్యాగ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ పి.శంకర్, డాక్టర్ సుదర్శన్ దీప, డాక్టర్ వినోత్ కుమార్ రాజా, డాక్టర్ భరణీ దరన్, డాక్టర్ జగన్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్ల మండలంలో పర్యటించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**కొలిమిగుండ్ల:** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల మండలంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సోమవారం నాడు పర్యటించారు. ముందుగా ఆవరణకు బీసీ జనార్ధన్ రెడ్డి చేరుకోగానే స్థానిక టిడిపి నాయకులు మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ .లక్ష్మీరెడ్డి, ఇటిక్యాల బాలిరెడ్డి, నాయకులు కార్యకర్తలు కలిసి పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కార్యకర్తల సమీక్ష సమావేశంలో పాల్గొని ఆయా గ్రామాల కార్యకర్తల సమస్యలను ఆయన అడిగి తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ వి. పక్కిరా రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మీరెడ్డి, ఇటిక్యాల బాలిరెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి,గొంగటి హుసేన్ రెడ్డి, తోట నాగ మల్లారెడ్డి, తోట అమర్నాథ్ రెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి,అందే రాము, లోకనాథరెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, రఘురామిరెడ్డి, సూరపరెడ్డి విశ్వనాథరెడ్డి,కత్తి రామదాసు, వెంకటేశ్వరరావు, గజ్జల రామిరెడ్డి, సురేష్ నాయుడు, చిన్నపరెడ్డి, బొట్టు స్వామి, నరసింహుడు, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి



**సిద్దిపేట:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగావచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారుసోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు.

గరుడ వార్త

మంగళవారం, జూలై 9, 2024

## ప్రత్తిపాడులో జన సైనికుల స్వచ్ఛభారత్

**పెంటపాడు:** పెంటపాడు మండలం ప్రతిపాడు లో జనసైనికులు గ్రామాభివృద్ధికి నడుం బిగించారు. కూటమి విజయం సాధించిన నాటి నుంచి ప్రతిరోజు ఏదో కార్యక్రమం చేపడుతున్న జనసైనికులు గ్రామ జనసేన అధ్యక్షుడు చెరుకూరి చంద్రశేఖర్ ట పండుఊ, రాంబాబుల ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని బీసీ కాలనీలో మురుగు డ్రైన్లు శుభ్రం చేయడంతో పాటు ఎంపీపీ పాఠశాల మెరకవేయడం, పదేళ్లగా తుప్పల పేరుకుపోయిన పార్కు శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మజ్జి అప్పారావు, బిజెపి నాయకులు ఆరాధ్యులు అంజి, జన సైనికులు పెనుమాక బాబు దేవా దానం నేతృత్వంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు.

=====================================

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు

### - అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం

**అరకులోయ:** అరకులోయలో మండల కేంద్రంలోని మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు అనేక మందికి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ఆరోగ్య శ్రీ ఫీజు రీయింబర్స్ మెంట్ ఉచిత విద్యుత్ వంటి గొప్ప పథకాలు మహానేత వైయస్ రాజేఖరరెడ్డి ప్రవేశ పెట్టారు అని అన్నారు అరకు లోయ నియోజకవర్గ ప్రజల తమ గుండెల్లో పెట్టుకున్నారు ప్రజలకొరకు పరితపించిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అయన అడుగుజాడలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఐదు సంవత్సరంలో పరిపాలించారు కార్యకర్తలతో కలసి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణంలో కేక్ కటింగ్ చేసారు. అరకు ఏరియా ఆసుపత్రిలో పర్యటించి పండ్లు రొట్టె పళ్ళు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అరకువేలి మండలం ఎంపీపీ రంజాపల్లి ఉషారాణి, పద్మాపురం పంచాయతీ సర్పంచ్ సుస్మిత, మండలం జడ్పీటిసి శెట్టి రోషిని,దుంబ్రిగూడ మండలం ఎంపీపీ బాక ఈశ్వరి,జడ్పీటిసి జానకమ్మ. తదితరులు పాల్గొన్నారు

============================

## ఉరుకుందలో పడకేసిన పరిశుద్ధం

**కౌతాళం:** కర్నూలు జిల్లా కౌతాలం మండలం ఉరుకుంద గ్రామంలో ఈరన్న స్వామి దేవస్థానం చాలా ప్రాముఖ్యత కలిగిన దేవుడు. ఆగస్టులో జరగబోయే శ్రావణమాసం లో నెలరోజులపాటు లక్షలాదిమంది భక్తాదులు దేవస్థానమునకు వస్తున్నారు. కానీ దేవస్థానం అధికారులు శ్రావణమాసం ఏర్పాట్లు ఇప్పటివరకు ఏర్పాట్లు చేయలేదు ఎక్కడ చూసినా గుడి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదరం పేర్కొని కుళ్లిపోయి కంపు వస్తున్నది. ఆఫీసుకు పోయే దారిలో ఇంద్రమ్మ హోటల్ దగ్గర నుంచి ఆఫీసుకు పోయే దారి వరకు గుంతల పడి తిరగడానికి కూడా వీలుకాని పరిస్థితి ఉన్నది. ఆర్ జి బి బ్యాంకు ముందు వర్షం వస్తే భక్తాదులు తిరగడానికి ఇబ్బందికరంగా ఉంటుంది .గుడి ఉత్తరం ద్వారము ముందు గుంతల పడి వర్షపు నీరు చేరి భక్తులు తిరగడానికి అసౌకర్యంగా ఉన్నది .అన్న సత్యం ప్రాంతంలో వర్షపు నీళ్ళు నిలుస్తున్నాయి. ఆ ప్రాంతంలో చెత్తాచెదారం పేరుకుపోయినది. దేవస్థానము నకు వచ్చిన భక్తాదులకు నీటి సౌకర్యం సరిగా లేదు, స్నానానికి ఇబ్బందికరంగా ఉన్నాయి అనీ . ఎల్ఎల్సీ నీళ్లు వచ్చిన పర్వాలేదు ,లేకపోతే తగిన ఏర్పాట్లు చేయాలి. బాత్రూమ్ లు సరిగా లేవు. వాటికి కూడా నీటి సౌకర్యం కల్పించాలనీ సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. సమస్యలన్నిటిపై సూపరిండెంట్ వెంకటేశ్వర్లు వినతి పత్రాన్ని సమర్పించారు.. ఈ పరిశీలనలో సిపిఎం పార్టీ నాయకులు ఈరన్న ,మారయ్య పాల్గొన్నారు.

====================================

## రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం


**ఏలూరు:** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని కారు ఢీకొనడంతో నలుగురు మరణించారు. ద్వారకా తిరుమల మండలం లక్ష్మీనగర్ లో తెల్లవారుజామున ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. కారు విజయవాడ వైపు నుంచి రాజమండ్రి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కన ఆగి ఉన్న కంటైనర్ లారీని కారు అతివేగంతో వచ్చి ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మరణించగా.. ఓ బాలుడి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాలుడిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే, డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

==========================

## పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్సార్


**పిఠాపురం:** ఆరోగ్యశ్రీ తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖరరెడ్డి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఠాపురం నియోజకవర్గ కో–ఆర్డినేటర్ వంగా గీతావిశ్వనాథ్ కొనియాడారు. డాక్టర్ వైయస్.రాజశేఖరరెడ్డి 75 వ జయంతిని పిఠాపురంలో వైసీపీ పిఠాపురం నియోజకవర్గ కో–ఆర్డినేటర్ వంగా గీతావిశ్వనాథ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా పిఠాపురం మహారాజాకోట ఆవరణలో గల పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైయస్.రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వంగా గీతావిశ్వనాథ్ పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పిఠాపురం మున్సిపల్ కార్యాలయం ఎదుటగల రాజశేఖరరెడ్డి విగ్రహానికి వంగా గీతావిశ్వనాథ్,వైసీపీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ,కార్యకర్తలు పూలమాలలువేసి నివాళు లర్పించారు. అనంతరం బర్త్ డే కేకును వంగా గీతావిశ్వనాథ్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా వంగా గీతావిశ్వనాథ్ మీడియాతో మాట్లాడారు.

# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'





తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27–8–1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాధ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. ''జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. 'రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నించడంతో అల్లర్లు చోటు చేసుకున్నాయి. జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం 'రైతు బిడ్డ'ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశించారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930–32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు.

# పలు ప్రత్యేకతల సమాహారం జగన్నాథ రథోత్సవం



ఏ హిందూ ఆలయంలోనైనా ఊరేగింపు కోసం మూల విరాట్టును కదిలించే కార్యక్రమం దాదాపు ఉండదు. ఊరేగింపు సేవల కోసం ప్రత్యేకించి ఉత్సవ విగ్రహాలుంటాయి. అలాగే ఊరేగింపు కోసం ప్రత్యేకించి ఏటా ఏటా ఒకే రథాన్ని వినియోగించడం అన్ని చోట్లా జరిగేదే. అయితే ఈ రెంటికీ భిన్నమైన పరిస్థితి భారత దేశంలో ఒక సమయంలో ఉంది. అది మామూలు ఆలయం కాదు. పలు ప్రత్యేకతలు కలిగిన ప్రఖ్యాత ఆలయం. అదే ఒడిశాలోని పూరీ జగన్నాథాలయం. బలభద్ర, సుభద్రలతో సహా ఈ ఆలయంలో కొలువైన జగన్నాథ మూల విరాట్ మూర్తులను ఏడాదికొకసారి గుడి లోంచి బయటికి తీసుకువచ్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి, కనువిందు చేసే ప్రత్యేక సన్నివేశం పూరీకే అపురూపం. అంతేకాదు. జగన్నాథ రథయాత్ర పేరుతో నిర్వహించే కార్యక్రమాలకు ఏటా కొత్త రథాలను తయారుచేసి వినియోగిస్తుండడం పూరీ జగన్నాథుడికే ప్రత్యేకం. అందుకే... జగన్నాథుడి రథ యాత్రను అత్యంత అపురూపంగా భావిస్తారు భక్తులు. పూరీ జగన్నాథ దేవాలయం భారతదేశం లోని ఒడిషా రాష్ట్రంలో బంగాళాఖాతం తీరాన ఉన్న పూరీ పట్టణంలో గల ఒక ప్రాచీన, ప్రముఖమైన హిందూ దేవాలయము. విగ్రహాలు చెక్కతో తయారు చేసి ఉండటం ఇక్కడి ప్రత్యేకత. ఆలయంలో శ్రీకృష్ణుడు, సుభద్ర, బలరామ సమేతంగా దర్శన మిస్తాడు. ఛార్ థాం" పుణ్యక్షేత్రాలలో ఈ దేవాలయం కూడా ఉంది. ఆషాఢ శుద్ధవిదియ... పూరీ క్షేత్రంలో రథోత్సవ పండుగ రోజు. జగన్నాథ జయజయ ధ్వనాలతో పూరీ నగర వీధులన్నీ మారుమోగు తుంటాయి. అంతరాలయంలో రత్నపీఠికపై ఏడాదిగా కొలువున్న జగన్నాథుడు బయటికి వచ్చే సమయం కోసం వేచి చూస్తుంటారు భక్తులు. ఆ క్షణం అపురూపం, అనిర్వచనీయం. రథయాత్ర నేపథ్యం గురించి రకరకాల కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ద్వాపర యుగంలో కంసుడిని వధించడానికి బలరామ కృష్ణులు బయలుదేరిన ఘట్టాన్ని పురస్కరించుకుని ఈ యాత్ర జరుపుతారని ఒక కథనం. ద్వారకకు వెళ్లాలన్న సుభద్రాదేవి కోరిక తీర్చే ముచ్చటే ఈ రథయాత్ర అని మరొకొందరు చెబుతారు. ఇక గుండీచాదేవి మందిరం విషయానికొస్తే... పూరీ జగన్నాథ ఆలయాన్ని నిర్మించిన ఇంద్రద్యుమ్న మహారాజు భార్య గుండీచా. ఆమె కూడా జగన్నాథ బలభద్రుల కోసం ప్రధానాలయానికి మూడు కి.మీ. దూరంలో ఒక మందిరం నిర్మించింది. అదే గుండీచా ఆలయం. రథయాత్రలో భాగంగా అక్కడికి తీసుకువెళ్లిన మూడు విగ్రహాలనూ ఆ గుడిలోని రత్న సింహాసనంపై కూర్చుండబెట్టి గుండీచాదేవి పేరిట ఆతిథ్యం ఇస్తారు. గుండీచా మందిరం జగన్నాథుడి అతిథి గృహంగా భావిస్తారు. జగన్నాథ రథయాత్ర జరిగేది ఆషాఢ శుద్ధ విదియ నాడే అయినా అందుకు రెండు నెలల ముందు నుంచే ఏర్పాట్లు మొదలవుతాయి. వైశాఖ బహుళ విదియ నాడు రథనిర్మాణానికి కావలసిన ఏర్పాట్లు ప్రారంభిస్తారు. అందుకు అవసరమైన వృక్షాలను 1072 ముక్కలుగా ఖండించి పూరీకి తరలిస్తారు. ప్రధాన పూజారి, తొమ్మిది మంది ముఖ్య శిల్పులు, వారి సహాయకులు మరో 125 మంది కలిసి అక్షయ తృతీయ నాడు రథ నిర్మాణం మొదలు పెడతారు. వృక్ష భాగాలనూ నిర్మాణానికి అనువుగా ముక్కలుగా ఖండిస్తారు. వాటిలో 832 ముక్కల్ని జగన్నాథుడి రథం తయారీకీ, 763 కాండాలను బలరాముడి రథ నిర్మాణానికీ, 593 భాగాలను సుభద్రా దేవి రథానికీ వినియోగిస్తారు. 45 అడుగుల ఎత్తున జగన్నాథుడి రథం పదహారు చక్రాలతో మిగతా రెండిటికన్నా పెద్దదిగా ఉంటుంది. ఎర్రటి చారలున్న పసుపువస్త్రంతో రథాన్ని అలంకరిస్తారు. బలభద్రుడి రథం ఎత్తు 44 అడుగులు. పద్నాలుగు చక్రాలుంటాయి. ఎర్రటి చారలున్న నీలివస్త్రంతో ఈ రథాన్ని కప్పుతారు. సుభద్రాదేవి రథం ఎత్తు 43 అడుగులు. పన్నెండు చక్రాలుంటాయి. ఎర్రటి చారలున్న నలుపు వస్త్రంతో పద్మధ్వజాన్ని అలంకరిస్తారు. ప్రతిరథానికీ 250 అడుగుల పొడవూ ఎనిమిది అంగుళాల మందం ఉండే తాళ్లను కడతారు. ఆలయ తూర్పుభాగంలో ఉండే సింహద్వారానికి ఎదురుగా ఉత్తరముఖంగా నిలబెడతారు. రథయాత్ర ప్రారంభ దినాన మేళ తాళాలతో గర్భగుడిలోకి వెళ్లిన పండాలు (పూజరులు) ఉదయకాల పూజాదికాలు ముగించి, 'మనిమా (జగన్నాథా)' అని పెద్దపెట్టున అరుస్తూ రత్నపీఠం మీద నుంచి విగ్రహాలను కదిలిస్తారు. ఆలయ ప్రాంగణంలోని ఆనంద బజారు, అరుణస్తంభం మీదుగా వాటిని వూరేగిస్తూ బయటికి తెస్తారు. ముందుగా... దాదాపు ఐదున్నర అడుగుల ఎత్తుండే బలరాముడి విగ్రహాన్ని తీసుకు వస్తారు. విగ్రహాన్ని ఆయన రథమైన తాళధ్వజంపై ప్రతిష్ఠింప జేస్తారు. అనంతరం ఆ స్వామి విగ్రహానికి అలంకరించిన తలపాగా ఇతర అలంకరణలను తీసి భక్తులకు పంచుతారు. ఇదే పద్ధతిలో సుభద్రాదేవి విగ్రహాన్ని కూడా బయటికి తీసుకువచ్చి పద్మధ్వజం అనే రథం మీద ప్రతిష్ఠిస్తారు. ఇక దాదాపు ఐదడుగుల ఏడంగుళాల ఎత్తుండే జగన్నాథుడి విగ్రహాన్ని ఆలయ ప్రాంగణంలో నుంచి బయటికి తీసుకు వస్తుండగానే జయహెూ జగన్నాథా అంటూ భక్తి పారవశ్యంతో జయజయ ధ్వనాలు చేస్తారు. కులమత భేదాలు లేకుండా అందరూ జగన్నాథుడి విగ్రహాన్ని తాకవచ్చు. ఈ మూడు విగ్రహాలనూ తీసుకువచ్చేవారిని దైత్యులు అంటారు. ఇంద్రద్యుమ్న మహారాజుకన్నా ముందే ఆ జగన్నాథుడిని నీలమాధవుడి రూపంలో అర్చించిన సవరతెగ రాజు విశ్వావసు వారసులు వారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం... మూలవిరాట్టులను అంతరాలయం నుంచి బయటికి తీసుకువచ్చి రథాల మీద ప్రతిష్ఠింపచేసే అర్హత వీరికి మాత్రమే ఉంటుంది. సుభద్ర, జగన్నాథ, బలభద్రులు రథారూఢులై యాత్రకు సిద్ధం కాగా, పూరీ సంస్థానాధీశులు అక్కడికి చేరుకుని జగన్నాథుడికి నమస్కరించి రథం మీదికి ఎక్కి స్వామి ముంగిట బంగారు చీపురుతో శుభ్రం చేస్తారు. అనంతరం స్వామిపై గంధం నీళ్లు చిలకరించి కిందికి దిగి రథం చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణం చేస్తారు. ఇదే తరహాలో బలరాముడినీ, సుభద్రాదేవినీ అర్చించి వారి రథాల చుట్టూ కూడా ప్రదక్షిణ చేస్తారు. జగన్నాథుడి రథం మీదుండే ప్రధాన పండా నుంచి సూచన రాగానే కస్తూరి కళ్లాపి చల్లి హారతిచ్చి... జై జగన్నాథా అని పెద్దపెట్టున అరుస్తూ తాళ్లను పట్టుకుని రథాన్ని లాగడం మొదలు పెడతారు. విశాలమైన బోడోదండ (ప్రధానమార్గం) గుండా యాత్ర మంద గమనంతో సాగుతుంది. అతి నెమ్మదిగా జగన్నాథుడి గుడి నుంచి కేవలం మూడు మైళ్ల దూరంలో ఉండే గుండీచా గుడికి చేరుకోవడానికి దాదాపు పన్నెండు గంటల సమయం పడుతుంది. గుండీచా ఆలయానికి చేరుకున్నాక ఆ రాత్రి బయటే రథాల్లోనే మూలవిరాట్లకు విశ్రాంతినిస్తారు.

# మానసిక ప్రశాంతతకు క్షమాగుణం...!



ఇతరులను క్షమించడం ఓ గొప్ప గుణమే కాదు మనకు మనశ్శాంతిని తిరిగి బహుమతిగా ఇస్తుంది. ప్రేమ తుది రూపమే క్షమాగుణం. నన్ను నేను సంస్కరించుకునే ఉత్తమ మార్గం ఇతరుల్ని క్షమించి వేయడం. మన పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిని క్షమించడం, ఎవరికైనా మన వల్ల ఇబ్బంది కలిగితే వెంటనే క్షమాపణలు అడగడం ఓ మహత్తర సద్గుణం. క్షమాపణ అనేది ఆధ్యాత్మిక, మానసిక, భావోద్వేగ, శారీరక ఆరోగ్య సాధనకు శక్తివంతమైన సాధనం. క్షమాగుణం ప్రాధాన్యాన్ని గుర్తించి మానవ సమాజం ప్రతి ఏట 07 జూలై రోజున "ప్రపంచక్షమాపణ లేదా క్షమాగుణ దినాన్ని(గ్లోబల్ ఫర్గివ్‌నెస్ డే)" పాటించడం సముచితంగా ఉన్నది. కొన్ని దేశాల్లో సెప్టెంబర్ 27న కూడా జాతీయ క్షమాపణ దినం నిర్వహించడం చూస్తున్నాం. క్షమాగుణం మనకు ఓ దివ్య ఔషధంగా పని చేసి మానసిక ఒత్తిడి, భావోద్వేగ నొప్పి, దిఃఖం, గాయాల నుండి ఉపశమనం కలుగజేస్తుంది. క్షమాగుణం ద్వారా కరుణ,దయ,ప్రేమలను బోధిస్తుంది. క్షమించి సంబంధాలను విధిగా కొనసాగించవలసిన అవసరం కూడా ఏమీ ఉండదని గమనించాలి. ఒకరు చేసిన పొరపాటును క్షమించడం అంటే దానిని సమర్థించినట్లు కాదని తెలుసుకోవాలి. క్షమించడం వల్ల ఒకరు గెలిచి మరొకరు ఓడినట్లు కూడా కాదు. క్షమించడం వల్ల కొన్ని సంబంధాలు పునర్‌స్థాపితం కావడంతో పాటు మరింత బలపడవచ్చు కూడా. క్షమించడం లేదా క్షమాపణలు అడగడం ద్వారా మన మనస్సు తేలిక కావడంతో పాటు మనో గాయాల తగ్గింపుకు లేపనంగా కూడా పని చేస్తుంది. క్షమించడం ద్వారా మనల్ని గతం నుంచి వేధిస్తున్న బాధలు తేలిక కావడంతో పాటు మన క్రియాశీలతను పెంచుతుంది. క్షమాగుణం ఓ అద్భుత సానుకూల నిర్ణయం. క్షమాగుణం కారణంగా పలు అదృశ్య ప్రయోజనాలు కలుగుతాయి. గతంలో మనం చేసిన పొరపాట్లను మనవే క్షమించడం అలవర్చుకోవాలి(సెల్ఫ్ ఫర్గివ్‌నెస్). క్షమించవలసిన వ్యక్తిని లోతుగా అర్థం చేసుకోవడానికి ఆస్కారం దొరుకుతుంది. క్షమాగుణంతో కోపం, పగ, చేదు అనుభవాల నుంచి ఉపశమనం కలిగి మానసిక/శారీరక ఒత్తిడి తగ్గుతుంది. క్షమించక పోవడంతో ఆ అనవసర బరువును మన మనసు మోయవలసి వస్తుంది. క్షమించడం వల్ల అనేక దృశ్య, అదృశ్య గాయాలు మానిపోతాయి. క్షమించడంతో గత గాయాలకు చరమగీతం పాడినట్లా అవుతుంది. క్షమించడాన్ని అలవాటు చేసుకున్నపుడు మనలోని ఆందోళనలు తగ్గి రక్త పోటు అదుపులోకి వస్తుంది. క్షమాగుణంతో గుండె బలపడడం, రోగనిరోధకశక్తి పెరగడం, శారీరక నొప్పులు మాయం కావడం కూడా జరుగుతుంది. మన పట్ల ఇతరుల అనుచిత ప్రవర్తనను క్షమించకుండా మనసులో దాచుకున్నపుడు అది మనశ్శాంతిని తొలిచే చెదలుగా కూడా మారుతుంది. క్షమించడం, క్షమాపణలు కోరడం బలహీనత కాదని, ఆ సద్గుణం మనకున్న బలమైన శక్తి అని తెలుసుకుందాం. నేటి నుంచైనా క్షమాగుణాన్ని ఆచరించడానికి ప్రయత్నాలు చేద్దాం. క్షమించడానికి అర్హత కలిగిన వ్యక్తులను నేటి నుంచే క్షమించి ఆరోగ్యంగా, ఉల్లాసంగా అడుగులు వేద్దాం.

# పాలకుల్లో అంతఃకరణ శుద్ధి ఉందా...?

ప్రముఖ హీరో మహేష్ బాబు భరత్ అనే నేను సినిమాలో 'శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసము, విధేయత చూపుతానని భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడుతానని, నేను రాష్ట్ర ముఖ్యమంత్రిగా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంత:కరణ శుద్ధితో నిర్వహిస్తానని, భయంగాని, పక్షపాతంగాని, రాగద్వేషాలు గాని లేకుండా రాజ్యాంగాన్ని , శాసనాలను అనుసరించి ప్రజలందరికీ న్యాయం చేకూరుస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను' అని ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తాడు. ఆ సినిమా అంతా కూడా ఈ ప్రమాణానికి అనుగుణంగా పాలన చేయాలనే తపనతో చివరివరకు పోరాటం చేస్తూనే ఉంటాడు. మనమందరం ఈ సినిమా చూసినంత సేపు, చూసిన తరువాత హీరో చేసే పనికి సపోర్ట్ చేస్తాము. మనదేశంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు కూడా ఈ ప్రమాణాన్ని తమ రాష్ట్రంలో గవర్నర్ ఎదుట లేదా కేంద్రంలో రాష్ట్రపతి ఎదుట చేయడం గత 75 సంవత్సరాల నుండి చూస్తూనే ఉన్నాము. ఈ ప్రమాణాన్ని ఎంతమంది రాష్ట్ర, కేంద్ర మంత్రులు గుర్తుంచుకొని పాలన చేస్తున్నారు? భారతదేశమును సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగంగా నిర్మించుకోవడానికి ఈ పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోను, అవకాశాల్లోను సమానత్వాన్ని చేకూర్చుటకు వారందరిలో వ్యక్తి గౌరవాన్ని జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి 1949 నవంబర్ 26వ తేదిన మన రాజ్యాంగ పరిషత్‌లో ఎంపిక చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకున్నాం అని మన రాజ్యాంగ పీఠికలో చెప్పుకున్నాము. 1949 నవంబర్ 26 వతేదిన రాజ్యాంగాన్ని భారత అసెంబ్లీ ఆమోదిస్తే, 1950 జనవరి 26న మన రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ప్రజలు పాలకులు రాజ్యాంగానికి లోబడే నడుచుకోవాల్సి ఉంటుందని తీర్మానించింది. మరి ఎంతమంది ఎమ్మెల్యేలు, ఎంపీలు మంత్రులు ఈ పీఠిక గురించి తెలుసుకొని పాలిస్తున్నారు.

ప్రజలకు ఉచిత వైద్యం అందించినప్పుడే..

మనదేశంలో చాలా ప్రభుత్వ హాస్పిటల్స్‌ను కష్టపడి కొత్తగా నిర్మించుకుంటున్నాము. కానీ దాని నిర్వహణలో జాప్యం చేస్తున్నారు. ఆర్థికశాఖ సానుకూల దృక్పథం లేక నిధులు రిలీజ్ చేయరు. ఒక నిరుపేద అనారోగ్యంతో ప్రభుత్వ దవాఖానకు వెళ్లినప్పుడు అతనికి ఉచితంగా వైద్యం అందాలి. పూర్తి ఆరోగ్యంతో అతను తిరిగి వెళితే అతనిలో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుంది. కానీ ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రులు ఎంత ఘోరంగా ఉంటున్నాయో మనకు తెలుసు. ఒక మంచి నాయకుడు కనుక వైద్య శాఖ మంత్రిగా ఉంటే చక్కటి ఆరోగ్యం ప్రజలకు ఇవ్వవచ్చు. ఏటా ప్రభుత్వం కన్నా తక్కువ ఖర్చు పెడుతున్న ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా చక్కటి వైద్యం అందుతున్న విషయం మనం గమనించాలి. ఒప్పుకోవాలి. మనం సిగ్గుపడాలి. అందుకే అనుభవం, నిజాయితీ గల ఒక డాక్టర్‌ను వైద్య శాఖామంత్రిగా నియమించాలి. నిధులు కేటాయించాలి. నిజమైన నిరుపేదలకే వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలో అందాలి. ఆర్థిక స్థోమత కలవారు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాలి. మీరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే పేదవాడికి అన్యాయం జరుగుతుంది. గత నెల శ్రీ యం. పద్మనాభరెడ్డి, అధ్యక్షులు, ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో గాంధీ హాస్పిటల్‌కు వెళ్ళడం జరిగింది. అక్కడ ప్రైవేట్ మెడికల్ షాపులలో రోగులు మందులు కొనడం చూసి విస్తుపోయాం. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు ఉచితంగా ఇవ్వడం లేదని గాంధీ హాస్పటల్ ఆవరణలో ఉన్న ప్రైవేటు మెడికల్ షాపులలో కొంటున్నారు. ప్రభుత్వం వారు అన్ని మందులు ఉచితంగా ఇచ్చి నిజమైన వైద్యం అందించినప్పుడే మంత్రి తన కర్తవ్యాన్ని శ్రద్ధతో, అంత:కరణ శుద్ధితో నిర్వహించినట్లు.

పదవే ధ్యేయంగా..

మన దేశంలో ప్రజల పన్నులతో మంత్రులు విలాసవంతమైన క్వార్టర్లలో మంచి రవాణా సదుపాయాలు, అన్ని సౌకర్యాలు సమకూర్చినప్పటికీ సామాన్యుడిని కలవడానికి అనుమతి ఇవ్వరు? అతని గోడు ఎందుకు వినిపించుకోరు? ఎప్పుడైతే మంత్రులు సామాన్యులందరినీ కలిసి వారి సమస్యలను విని సోదరభావముతో పరిష్కరించినప్పుడే మన రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం ఉన్నట్లు లెక్క. పదవే ధ్యేయంగా అడ్డదారులు వెతుక్కుంటూ మంత్రి పదవి కొరకు, పార్టీల టిక్కెట్ల కొరకు పార్టీలు మారుతూ ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఖర్చు పెట్టి, ప్రజలను మభ్యపెట్టి, ఆశపెట్టి అంతుపట్టని వాగ్దానాలు చేసి గెలిచి ఏం చేస్తావు? ఏమీ చేయలేవు. త్రికరణ శుద్ధిగా మనసా వాచా కర్మణా తీరుగా ఉన్నప్పుడే రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపినట్లు అవుతుంది. రాజకీయాల్లో ఒక మంచి పునాది లేకుండా ముఖ్యమంత్రి సీటులో కూర్చుంటే ప్రతిరోజు శాసనసభ్యులను బుజ్జగించాల్సిందే, నిరంతరం భయంతోనే పరిపాలన సాగుతుంది. వారికి ప్రమాణం ప్రకారం ఎటువంటి భయం గాని, పక్షపాతం గాని, రాగద్వేషాలు గాని లేకుండా పరిపాలన చేయడం కష్టము. అందుకే పదవే ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చి అబాసుపాలు కాకండి. మంచి విలువలతో రాజకీయాల్లోకి వచ్చి సేవలు చేసి ప్రజాదరణ పొందండి. ప్రజలు రాజనీతజ్ఞుడని గుర్తుపెట్టుకుంటారు. రాజకీయనాయకుడని కాదు. ఒక సర్వే, 18వ లోక్‌సభ ఎన్నికలలో 93% మంది కోటీశ్వరులు ఎంపీలుగా గెలిచారని తెలియజేసింది. అందులో వ్యాపారులు కూడా ఉన్నారు. ప్రజా ప్రతినిధులు మీ పదవిలో ఉన్నంత కాలం మీ వ్యాపారాలు, స్వంతపనులని పక్కన పెట్టి ప్రజల సమస్యలను తెలుసుకొని కొత్త సంస్కరణలు చేసి ప్రజలందరికీ న్యాయం చేయండి. అప్పుడే మీ గెలుపు సార్థకమవుతుంది.

# తొక్కిసలాట బాధితులకు రాహుల్ పరామర్శ



**అలీగఢ్ :** వందమందికి పైగా ప్రజలు దారుణంగా చనిపోవడానికి దారి తీసిన హత్రాస్ ఘటనను రాజకీయం చేయాలని తాను భావించడం లేదని, కానీ ఈ వ్యవహారంలో ప్రభుత్వ యంత్రాంగం తప్పులు కూడా వున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం వ్యాఖ్యానించారు. తొక్కిసలాట బాధితులను శుక్రవారం ఉదయం కలిసి పరామర్శించిన రాహుల్ అనంతరం విలేకర్లతో మాట్లాడారు. 121 మంది అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని, అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, ఇది విచారించాల్సిన విషయమని అన్నారు. తక్షణమే జాప్యం లేకుండా బాధితులకు మరింత ఎక్కువగా నష్టపరిహారం అందచేయాలని యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కోరారు. ఈ విషాదాన్ని రాజకీయ కోణంలో చూసి మాట్లాడాలని అనుకోవడం లేదు. కానీ పాలక పక్షం వైపు నుండి కూడా కొన్ని తప్పులు జరిగాయన్నారు. వాటిని గుర్తించాలని కోరారు. పోలీసుల ఏర్పాట్లు అక్కడ వుండాలని, కానీ లేవన్నారు. మరణించిన వారందరూ నిరుపేదలని, ఈ సమయం వారికి చాలా క్లిష్టమైనదని, అందువల్ల ఆలస్యం లేకుండా వెంటనే గరిష్ట మొత్తంలో నష్టపరిహారాన్ని అందచేయాలని కోరారు. ఆర్నెల్లు ఏడాది తర్వాత ఉపయోగం వుండదన్నారు. ఢిల్లీ నుండి వచ్చిన రాహుల్ వెంట యుపి కాంగ్రెస్ చీఫ్ అజరు రారు, ఇతరనేతలు వున్నారు.

# దేశవ్యాప్తంగా రెచ్చిపోతున్న గోగూండాలు



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా సంఘ్ పరివార్ దాడులు పెరిగిపోతున్నాయని, అణగారిన దళితులను, ఆదివాసీలను, ముస్లింలను లక్ష్యంగా చేసుకొని భయకరమైన రీతిలో దాడులకు పాల్పడుతున్నారని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన మూడో రోజు నుంచి గోగూండాలు అనేక రాష్ట్రాల్లో ముస్లింలపై దాడులకు పాల్పడ్డారని తెలిపారు. గత జూన్ 7న ఛత్తీస్‌గఢ్‌లోని రారుపూర్ రూరల్ జిల్లాలో ఆర్ఎస్ఎస్, బిజెపికి చెందిన గోగూండాల చేతిలో హత్యకు గురైన ముగ్గురు ముస్లిం యువకుల కుటుంబాలను ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు నాయకులు పరామర్శించారు. ఆ యువకుల తల్లిదండ్రులను, తోబుట్టువులను, వారి పిల్లలను కలుసుకుని ఓదార్చారు. అన్ని విధాల అండంగా నిలుస్తామని భరోసా కల్పించారు.

బాధితుల స్వస్థలమైన ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్ షామ్లీ జిల్లాలోని లఖ్‌నౌటి, బనాత్ గ్రామాలను నేరుగా వెళ్లి అక్కడున్న బాధితుల తల్లిదండ్రులను, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ బృందంలో ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్, కోశాధికారి పి కృష్ణప్రసాద్, ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సంయుక్త కార్యదర్శులు వి శివదాసన్ (రాజ్యసభ ఎంపి), విక్రమ్ సింగ్, ఎఐకెఎస్ సికెసి సభ్యులు పుష్పేంద్ర త్యాగి, మనోజ్ కుమార్ ఉన్నారు.

యుపి కిసాన్ సభ నాయకులు దౌద్ ఖాన్, సుశీల్ కుమార్ రాణా, ధర్మేందర్ సింగ్, వీరేందర్ సింగ్ కూడా పాల్గొన్నారు. గోగూండాల చేతిలో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు యువకుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయాన్ని నాయకులు అందజేశారు. గత జూన్ 7న రారుపూర్‌లో జరిగిన గోగూండాల దాడిలో చాంద్ మియాన్ ఖాన్ (డ్రైవర్), కూలీలు సద్దాం ఖురేషీ,తెహ్సీమ్ ఖురేషీ చనిపోయిన సంగతి విదితమే.

# హత్రాస్ ఘటనపై తొలిసారి స్పందించిన భోలేబాబా...!




**మెయిన్‌పురి :** హత్రాస్ తొక్కిసలాటలో 121 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు కారణమైన నారాయణ్ సకర్ హరి అలియాస్ భోలేబాబా గత నాలుగురోజులుగా పరారీలో ఉన్నాడు. అయితే ఈ ఘటనపై భోలేబాబా తొలిసారి స్పందించాడు. శనివారం ఈ ఘటనపై భోలేబాబా మీడియాతో మాట్లాడాడు. 'జులై 2న జరిగిన ఘటన చాలా వేదనకు గురిచేసింది. ఈ క్లిష్ట సమయంలో మాకు ఈ బాధను భరించే శక్తిని ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను.

ప్రభుత్వంపై, పాలనా యంత్రాంగంపై నమ్మకం ఉంచండి. కారక్రమంలో గందరగోళం సృష్టించిన వారిని విడిచిపెట్టరనే నమ్మకం నాకుంది. ఈ తోపులాటలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు, గాయపడిన వారికి సత్సంగ్ కమిటీ సభ్యులు సహాయం చేయమని నా న్యాయవాది ఎపి సింగ్ ద్వారా అభ్యర్థించాను' అని ఆయన అన్నారు. కాగా, హత్రాస్ జిల్లాలోని ఫూల్‌రారు గ్రామంలో జూలై 2న జరిగిన సత్సంగ్ కార్యక్రమానికి 80 వేలమందికి మాత్రమే అనుమతి ఉంది.

కానీ దానికి రెట్టింపుగా దాదాపు రెండు లక్షలమందికిపైగా జనాలు తరలివచ్చారని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇక ఈ ఘటనకు ప్రధాన నిందితుడిగా గుర్తించిన దేవ్‌ప్రకాష్ మధుకర్ శుక్రవారం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ముందు లొంగిపోయాడని ఉత్తరప్రదేశ్ పోలీసులు, భోలేబాబా న్యాయవాది ఎపి సింగ్ తెలిపారు.

# తమిళనాడులో బీఎస్పీ నేత దారుణ హత్య



**చెన్నై :** తమిళనాడు బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు కె ఆర్మ్‌స్ట్రాంగ్ (47) దారుణ హత్యకు గురైయ్యారు. శుక్రవారం రాత్రి చెన్నైలోని పెరంబూర్‌లోని ఆయన నివాసానికి సమీపంలో ఈ సంఘటన దారుణం చోటుచేసుకుంది. ఆరుగురితో కూడిన ముఠా కె ఆర్మ్‌స్ట్రాంగ్ పై దాడి చేసి హత్య చేశారు. మూడు బైక్‌లపై వచ్చి ముఠా సభ్యులు ఆర్మ్‌స్ట్రాంగ్‌ను నరికి పరారైయ్యారు. తీవ్ర గాయాలపాలైన ఆర్మ్‌స్ట్రాంగ్‌ను ఆసుపత్రికి తరలించినప్పటికీ అతని ప్రాణాలను కాపాడలేకపోయారు.

ఈ ఘటనపై బీఎస్పీ అధినేత్రి మాయావతి తీవ్రంగా స్పందించారు. తమిళనాడు ప్రభుత్వం "దోషులను శిక్షించాలి" అని ఆమె డిమాండ్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన ఎనిమిది మంది అనుమానితులను పోలీసులు గుర్తించారని అడిషనల్ కమిషనర్ (నార్త్) అస్రా గార్గ్ శుక్రవారం అర్ధరాత్రి విలేకరులకు తెలిపారు.

ఈ కేసును ఛేదించేందుకు 10 పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆర్మ్‌స్ట్రాంగ్ మాజీ చెన్నై కార్పొరేషన్ కౌన్సిలర్ , న్యాయవాదిగా ఉన్నారు. హంతకుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెన్నై పోలీసులు తెలిపారు.

# బ్రిటన్ ఆర్థిక మంత్రిగా రేచెల్ రీవ్స్...




బ్రిటన్ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం లేబర్ పార్టీ నేత కీర్ స్టార్మర్ ప్రధానిగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయన నియామకానికి కింగ్ చార్లెస్-3 సైతం ఆమోదం తెలిపారు.దీంతో ఆయన వెంటనే తన పని ప్రారంభించారు. పీఎంగా నియామకమైన కాసేపటికే మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. అంతేగాక కేబినెట్ కూర్పులో సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా ఓ మహిళకు ఆర్థిక మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. రాచెల్ రీవ్స్ అనే మహిళను ఆర్థిక మంత్రిగా నియమించారు.

దీంతో ఆ పదవి చేపట్టిన దేశంలోనే మొదటి మహిళగా ఆమె రికార్డు సృష్టించారు. అలాగే మరో మహిళ అయిన ఏంజెలా రైనర్‌ను ఉప ప్రధానిగా నియమించడంతో పాటు గృహ నిర్మాణ శాఖలు అప్పగించారు. ఇక విదేశాంగ మంత్రిగా డేవిడ్ లామీ, రక్షణ మంత్రిగా జాన్ హీలీ, అంతర్గత మంత్రిగా వైవెట్ కూపర్, విద్యా మంత్రిగా బ్రిడ్జెట్ ఫిలిప్సన్‌లను నియమించారు.

అంతేగాక కేబినెట్ కూర్పులో సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా ఓ మహిళకు ఆర్థిక మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. రాచెల్ రీవ్స్ అనే మహిళను ఆర్థిక మంత్రిగా నియమించారు. దీంతో ఆ పదవి చేపట్టిన దేశంలోనే మొదటి మహిళగా ఆమె రికార్డు సృష్టించారు.

# 'లేబర్' అఖండ విజయం




లండన్: బ్రిటన్ పార్లమెంటు ఎన్నికల్లో కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ అఖండ విజయం సాధించింది. బకింగ్ హామ్ ప్యాలెస్‌లో రాజు చార్లెస్-3తో శుక్రవారం భేటీ అయిన అనంతరం నూతన ప్రధానిగా స్టార్మర్‌ను అధికారికంగా ప్రకటించారు. ఆ వెంటనే ఆయన ప్రధాని అధికారిక నివాసమైన టెన్ డౌన్ స్ట్రీట్‌లో అడుగుపెట్టారు. టెన్ డౌనింగ్ స్ట్రీట్ వెలుపల ఆయన తొలి ప్రసంగం చేస్తూ, 'మన దేశం నిర్ణయాత్మక మార్పుకు ఓటేసింది. రాజకీయాల నుంచి ప్రజా సేవకు తిరిగొద్దాం' అని పిలుపునిచ్చారు. మార్పు అంటే ఒకరి చేతిలోంచి అధికారం మరొకరి చేతికి మారడం కాదని స్టార్మర్ అన్నారు. ప్రపంచం అంతకంతకూ అస్థిరంగా మారుతోంది. మార్పు కోసం ఇప్పటి నుంచే కృషి ప్రారంభిద్దామని అన్నారు.. నాలాంటి కార్మికవర్గ కుటుంబాలు తమ జీవితాలను తీర్చిదిద్దుకోగలిగే పరిస్థితిని తీసుకురావడంపై దృష్టి కేంద్రీకరిస్తానన్నారు. అస్తవ్యస్థమైన జాతీయ ఆరోగ్య వ్యవస్థను తిరిగి పట్టాలపైకి ఎకిస్తానని. అందరికీ అందుబాటులో ఇళ్ల ధరలు ఉండేలా చూస్తానని కొత్త ప్రధాని హామీ ఇచ్చారు. 'మీ పిల్లలకు బ్రిటన్ మెరుగైన భవిష్యత్ ఇస్తుందని నమ్ముతున్నారా అని మిమ్మల్ని నేనడిగితే మీలో చాలా మంది లేదు అని చెబుతారు. ఆ విషయం నాకు తెలుసు. మీరు తిరిగి నమ్మేంతవరకు మా ప్రభుత్వం పోరాడుతుంది' అని ఆయన చెప్పారు. ఈ ఎన్నికల్లో కన్సర్వేటివ్ పార్టీ ఘోర పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తూ రిషి సునాక్ తన ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశారు. అలాగే కన్సర్వేటివ్ పార్టీ నాయకత్వ స్థానం నుంచి కూడా తప్పుకున్నారు. 650 స్థానాలున్న బ్రిటన్ పార్లమెంటు దిగువ సభ (హౌస్ ఆఫ్ కామన్స్) ఎన్నికల తుది ఫలితాలు వెల్లడి కావడానికి ఇంకా కొంత వ్యవధి పట్టవచ్చు.

# పడవ బోల్తా పడి 89 మంది మృతి...



**మౌరిటానియా :** పశ్చిమ ఆఫ్రికా దేశమైన మౌరిటానియా తీరంలో పడవ బోల్తా పడటంతో 89 మంది మరణించారు. చాలా మంది గల్లంతైనట్లు సమాచారం. వలసదారులు ఐరోపాకు వెళ్లేందుకు ప్రయాణిస్తుండగా ఈ సంఘటన జరిగింది. దేశంలోని నైరుతి నగరమైన ఎన్‌డియాగోకు నాలుగు కిలోమీటర్ల దూరంలో అట్లాంటిక్ తీరంలో సంప్రదాయ మత్స్యకార పడవ బోల్తా పడింది. మౌరిటానియన్ కోస్ట్ గార్డ్ 89 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకుంది. సెనెగల్, గాంబియా తీరం నుండి బయలుదేరిన పడవలో 170 మంది ప్రయాణికులు ఉన్నారు. ఐదేళ్ల బాలికతో సహా తొమ్మిది మందిని కోస్ట్ గార్డ్ రక్షించారు. అట్లాంటిక్‌ను దాటి ఐరోపాకు వెళ్లేందుకు ప్రతిరోజూ వందలాది మంది ఈ ప్రమాదకరమైన ప్రయాణం చేస్తున్నారు. మధ్యధరా ప్రాంతంలో భారీ భద్రతను ప్రవేశపెట్టిన తరువాత అట్లాంటిక్ మార్గం గుండా వలసలు విస్తృతంగా పెరిగాయి. ఈ ప్రమాదకరమైన సముద్ర ప్రయాణానికి పనికిరాని చెక్క పడవలు వినియోగిస్తున్నారు. బోట్‌ల నిండా మనుషులు, సరిపడా నీరు, ఆహారం లేకుండా ప్రమాదానికి గురవుతున్నారు. స్పానిష్ స్వచ్ఛంద సంస్థ కామినారో ఫ్రాంటెరాస్ ప్రకారం, ఈ సంవత్సరం సముద్రం దాటి స్పెయిన్‌కు వెళ్లే ప్రయత్నంలో 5,000 మందికి పైగా వలసదారులు మరణించారు. ఇక్కడ ప్రతిరోజూ 33 మరణాలు సంభవిస్తున్నాయని పేర్కొంది

సెనెగల్, గాంబియా తీరం నుండి బయలుదేరిన పడవలో 170 మంది ప్రయాణికులు ఉన్నారు. ఐదేళ్ల బాలికతో సహా తొమ్మిది మందిని కోస్ట్ గార్డ్ రక్షించారు. అట్లాంటిక్‌ను దాటి ఐరోపాకు వెళ్లేందుకు ప్రతిరోజూ వందలాది మంది ఈ ప్రమాదకరమైన ప్రయాణం చేస్తున్నారు.

మధ్యధరా ప్రాంతంలో భారీ భద్రతను ప్రవేశపెట్టిన తరువాత అట్లాంటిక్ మార్గం గుండా వలసలు విస్తృతంగా పెరిగాయి. ఈ ప్రమాదకరమైన సముద్ర ప్రయాణానికి పనికిరాని చెక్క పడవలు వినియోగిస్తున్నారు.

# నోటితో శ్వాస తీసుకుంటే ఆరోగ్యం అంతే



మనం తీసుకునే శ్వాస శారీరక, మానసిక ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. అందుకే లైఫ్ లాంగ్ శ్వాస మీదనే జీవించే మనం సరిగ్గా తీసుకుంటున్నామా లేదా అనేది నిర్ధారించుకోవడం ముఖ్యం.నోటి ద్వారా బ్రీతింగ్ తీసుకోవడం హెల్త్ పై నెగెటివ్ ఎఫెక్ట్ చూపిస్తుండగా.. ముక్కుతో శ్వాస పాజిటివ్ గా పనిచేస్తుంది. జీవితాన్ని మార్చేసే ప్రభావాలను కలిగి ఉంటుంది. అది ఎలాగో చూద్దాం. 1. మన ముక్కు వాస్తవానికి నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది ఆక్సిజన్ తీసుకోవడాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అంతేకాదు నైట్రిక్ ఆక్సైడ్ వాసోడైలేటర్‌గా పనిచేస్తుంది.

అంటే ఇది రక్త నాళాలను విస్తృతం చేస్తుంది. ఈ విస్తృత రక్త నాళాలు మెరుగైన రక్త ప్రవాహాన్ని అనుమతిస్తాయి. శరీరం అంతటా ఎక్కువ ఆక్సిజన్ వ్యాపిస్తుంది. 2. ముక్కుతో తీసుకునే శ్వాస లోతైన, డయాఫ్రాగ్మాటిక్ శ్వాసను ప్రోత్సహిస్తుంది, ఇది మెరుగైన నాణ్యమైన నిద్రకు, విశ్రాంతికి దారితీస్తుంది. నాసికా గాలి ప్రవాహం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గురకను తగ్గిస్తుంది. మరింత ప్రశాంతమైన నైట్ స్లీప్ కు దోహదం చేస్తుంది. 3. మైండ్ డిస్టర్బ్ అయినప్పుడు డీప్ బ్రెత్ తీసుకోవాలని చెప్తారు నిపుణులు. ఎందుకంటే ఇలా ముక్కు ద్వారా తీసుకునే శ్వాసతో.. బ్రెయిన్ కు రక్త ప్రవాహం పెరుగుతుంది. యాక్టివ్ అయిపోతుంది. అంతేకాదు మెమొరీ, జ్ఞాపక శక్తి, తెలివితేటలు, సామర్థ్యం పెరుగుతాయి. 4. నైట్రిక్ ఆక్సైడ్ రక్త నాళాలను రిలాక్స్ చేస్తుంది. రక్త ప్రవాహాన్ని సాఫీగా మారుస్తుంది. దీని అర్థం గుండెపై తక్కువ ఒత్తిడి ఉంటుంది. రక్తపోటును తగ్గిస్తుంది. తక్కువ బీపీ అంటే మీరు ఆరోగ్యంగా, సంతోషంగా ఉన్నారని సంకేతం. 5. మీరు ఇక భరించలేను అనే పరిస్థితిని ఎదుర్కొన్నప్పుడు డీప్ బ్రీత్ తీసుకోండి. దీనివల్ల పారాసింపథటిక్ నాడీ వ్యవస్థ సక్రియం అవుతుంది. బాడీ రెస్ట్ రెస్పాన్స్... ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. ప్రశాంతంగా అనిపిస్తుంది. 6. ముక్కు ఫిల్టర్‌గా పని చేస్తుంది. దుమ్ము, అలెర్జీ కారకాలు, వ్యాధికారకాలను ట్రాప్ చేస్తుంది. ముందుగా చెప్పినట్లు ముక్కు శ్వాస ఉత్పత్తి చేసే నైట్రిక్ ఆక్సైడ్, యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థకు మరింత మద్దతు ఇస్తుంది. 7. ముక్కు ద్వారా తీసుకునే శ్వాస బాడీ వెయిట్ సరిగ్గా మెయింటైన్ చేయడంలోనూ కీలక పాత్రను పోషిస్తుంది. ఎందుకంటే ముక్కు శ్వాసతో ముడిపడి ఉన్న లోతైన, మరింత నియంత్రిత శ్వాస కడుపు ఫుల్ గా ఉందనే ఫీలింగ్ కలిగిస్తుంది. ఫుడ్ తీసుకోవడాన్ని తగ్గించేందుకు వీలు అవుతుంది. దీంతో బరువు పెరిగే అవకాశం ఉండదు. 8. బాల్యంలో పిల్లలు ముక్కు ద్వారా తీసుకునే శ్వాస దవడ, ముఖ ఎముకల ఆరోగ్యకరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. అయితే జలుబు కారణంగా ముక్కు పూర్తిగా మూసుకుపోయినప్పుడు నోటి ద్వారా శ్వాస తీసుకోవాల్సి వస్తుంది. దీనివల్ల బాడీలో ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల కలిగే లాభాలను కోల్పోతాం. ముఖ్యంగా నోస్ బ్రీత్ గాలిని ఫిల్టర్ చేస్తుంది. నాసికా మార్గం గుండా వెళ్తున్నప్పుడు వేడిగా, తేమగా మారుస్తుంది. కానీ నోటి ద్వారా శ్వాస తీసుకున్నప్పుడు ఈ ఫిల్టర్ జరగదు. పైగా ఇలా శ్వాస తీసుకోవడం వల్ల నోరు పొడిబారుతుంది. బ్యాడ్ స్మెల్ కూడా ప్రొడ్యూస్ అవుతుంది.

# మౌత్ వాష్ రోజు వాడుతున్నారా....?



మౌత్ వాష్.. బ్రష్ చేశాక ఓరల్ హెల్త్ కోసం వినియోగించే లిక్విడ్ ప్రొడక్ట్. నోటిని శుభ్రపరిచేందుకు, శ్వాసను ఫ్రెష్ గా ఉంచేందుకు, బ్రషింగ్ ద్వారా జరగని పూర్తి మౌత్ క్లీన్ కు హెల్ప్ చేస్తుంది. బ్యాక్టీరియాను చంపి నోటి ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. ఇందులోని ఫ్లోరైడ్ పళ్లను బలపరచి.. దంతక్షయాన్ని నివారిస్తుంది. ఆస్ట్రింజెంట్స్ నోటిలోని టిష్యూ టైట్ గా ఉండేలా చేస్తాయి. నోటిలో చికాకు, మంటను తగ్గిస్తాయి.

అయితే ప్రతిరోజూ మౌత్ వాష్ వినియోగించడం ఆరోగ్యకరమేనా? లేక సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయా? అంటే దుష్ప్రభావాలు ఎక్కువే అంటున్నారు నిపుణులు.

1. పొడిబారుతున్న నోరు: ఆల్కహాల్ ఆధారిత మౌత్ వాష్‌లు నోటి కణజాలాన్ని డీహైడ్రేట్ చేయడం ద్వారా పొడిబారడానికి కారణమవుతాయి. కాబట్టి ఆల్కహాల్ లేని మౌత్‌వాష్‌లను ఉపయోగించండి, ప్రత్యేకించి మీకు జిరోస్టోమియా ఉంటే నిపుణుల సలహా ఇదే.

2. నోటి చికాకు, మంట: స్ట్రాంగ్ యాంటిసెప్టిక్స్, ఆల్కహాల్ శ్లేష్మ పొరలను చికాకు పెడుతాయి. దీన్ని నివారించడానికి మౌత్‌వాష్‌లను ఎంచుకోండి. సెన్సిటివ్ నోరు కలిగి ఉంటే ఆల్కహాల్ లేనిది చూజ్ చేసుకోండి. 3. రుచిలో మార్పు: క్లోరెక్సిడైన్ వంటి పదార్థాలు రుచిలో తాత్కాలిక మార్పును కలిగిస్తాయి. ఇలా జరిగితే.. వేరే మౌత్ వాష్‌కు మారడం లేదా ప్రత్యామ్నాయాల కోసం దంతవైద్యుడిని సంప్రదించడం మంచిది.


4. దంతాలు, నాలుకపై మరకలు: క్లోరెక్సిడైన్ కలిగి ఉన్న మౌత్‌వాష్‌ల దీర్ఘకాలిక ఉపయోగం.. దంతాలు, నాలుకపై గోధుమ రంగు మరకలకు కారణం అవుతుంది. అందుకే వీటిని ప్రిస్క్రైబ్ చేసిన విధంగా మాత్రమే ఉపయోగించాలి. నార్మల్ టీత్ క్లీనర్ గా వాడాలి. 5. సెన్సిటివిటీ పెరుగుదల: ఆల్కహాల్ వంటి పదార్థాలు సున్నితమైన నోటి కణజాలం ఉన్న వ్యక్తులలో సెన్సిటివిటీ పెంచుతాయి. అందుకే ఆల్కహాల్ లేని ఫార్ములేషన్‌లను... సెన్సిటివ్ మౌత్ కోసం లేబుల్ చేయబడిన వాటిని ఎంచుకోండి. 6. వికారం: అనుకోకుండా లేదా ఉద్దేశపూర్వకంగా మౌత్ వాష్ మింగేయడం వల్ల వికారం, వాంతులు, జీర్ణశయాంతర సమస్యలు వస్తాయి. అందుకే అలాంటి తప్పిదం జరగకుండా మౌత్ వాష్ ను ఎప్పుడూ ఉమ్మివేయాలి.

# ఖాళీ కడుపుతో జ్యూసులు తాగుతున్నారా....?



మనలో చాలా మంది ఉదయం అల్పాహారం మానేసి ఖాళీ కడుపుతో జ్యూస్ లు తాగుతుంటారు. తాజా పండ్ల రసం రుచికరమైనది, అలాగే అందులో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. కానీ ఖాళీ కడుపుతో జ్యూస్ తాగడం వల్ల అనేక దుష్ప్రభావాలు కలుగుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో జ్యూస్ లను తీసుకుంటే ఎలాంటి నష్టాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో జ్యూస్‌లను తీసుకోవడం వల్ల పండ్ల రసంలో ఉండే ఆమ్లం దంతాల ఎనామెల్ ను క్షీణింపజేస్తుంది. అంతేకాకుండా దీని వల్ల పళ్ళు కూడా సున్నితంగా మారతాయి. ఉదయం ఖాళీ కడుపుతో పండ్ల రసాలు తీసుకోవడం వల్ల పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. అలాగే ఖాళీ కడుపుతో జ్యూస్ తాగడం వల్ల ఫైబర్ శరీరానికి అందక మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. షుగర్ వ్యాధిగ్రస్తులు పండ్ల రసాలను ఉదయం తీసుకోవడం మంచిది కాదని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. అలాగే అధిక బరువు సమస్యతో బాధపడేవారు కాదు కడుపుతో ఎట్టి పరిస్థితులలో జ్యూస్ తాగకూడదట. ఇలా తాగితే అందులో ఉండే కేలరీలు బరువును పెంచే అవకాశం ఉంటుంది. కాబట్టి ఉదయం జ్యూస్ తాగడం అస్సలు మంచిది కాదు. ఖాళీ కడుపుతో జ్యూస్ తాగడం వల్ల అసిడిటీ, కడుపు నొప్పి, వికారం, వాంతులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి మీరు ఖాళీ కడుపుతో జ్యూస్ తీసుకోవడం మంచిది కాదని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. జ్యూస్ లలో పోషకాలు తక్కువగా ఉంటాయి. పండ్లు లేదా కూరగాయలు తినడం వల్ల లభించే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు జ్యూస్ లో అంతగా ఉండవు. ఖాళీ కడుపుతో జ్యూస్ తాగడం వల్ల శరీరం ఈ పోషకాలను సరిగ్గా శోషించుకోలేకపోతుంది. అయితే ఖాళీ కడుపుతో జ్యూస్ బదులుగా నీళ్ళు తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి. అలాగే రాత్రంతా నిద్రపోయిన తర్వాత, శరీరం డీహైడ్రేట్ అవుతుంది. అలాంటప్పుడు ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల శరీరానికి తగినంత నీరు అందుతుంది. శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరు మూత్రపిండాలకు సహాయపడి, శరీరంలోని విషాలను మూత్రం ద్వారా బయటకు పంపుతుంది. ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల జీర్ణ అగ్ని ప్రేరేపించబడుతుంద. అలాగే ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల మలబద్ధకం రాకుండా ఉండటానికి సహాయపడుతుంది.

# పెదాలు నల్లగా మారి ఇబ్బంది పెడుతున్నాయా..



మామూలుగా చాలా మందికి పెదవులు నల్లగా ఉంటాయి. కేవలం పురుషులకు మాత్రమే కాకుండా స్త్రీలలో కూడా చాలామందికి పెదాలు నలుపుగా ఉండి ఇబ్బంది పెడుతూ ఉంటాయి. అయితే ఎటువంటి చెడ్డ అలవాట్లు లేకపోయినప్పటికీ పెదవులు నల్లగా కనిపిస్తూ ఉంటాయి. కొందరికి మాత్రం పెదవులు ఎరుపుగా పింక్ కలర్ లో ఉంటాయి. నల్ల పెదాలు ఉన్నవారు పెదాలను పింక్ కలర్ , రెడ్ కలర్లోకి మార్చుకోవడం కోసం ఏవేవో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. కొందరు వంటింటి చిట్కాలు పాటిస్తే ఇంకొందరు బ్యూటీ ప్రొడక్టులను ఉపయోగిస్తూ ఉంటారు.

అయినప్పటికి కొన్ని కొన్ని సార్లు ఫలితం లభించదు. మరి అలాంటప్పుడు పెదాలు ఎరుపు రంగులోకి మారాలంటే ఎలాంటి చిట్కాలు పాటించాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ప్రతిరోజు బీట్రూట్ ను పెదాలకు రాయడం వల్ల పెదవులు పింక్ కలర్ లోకి మారుతాయి. అంతేకాకుండా అద్భుతమైన నిగారింపు కూడా వస్తుంది. కీరా కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాకుండా అందానికి కూడా ఉపయోగపడుతుంది. కీరా కేవలం డార్క్ సర్కిల్స్ పోగొట్టుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతుందని అనుకుంటారు. పెదాల నల్లదనాన్ని పోగొట్టేందుకు కూడా అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి వల్ల పెదాలకు లాభం కలుగుతుంది.


కీరా రసాన్ని రోజూ పెదాలకు రాయడం వల్ల నెమ్మదిగా పెదాలు పింక్ కలర్ లోకి మారుతాయి. మన శరీరంలో మిగిలిన చర్మంతో పోల్చుకుంటే పెదాలపై ఉండే చర్మం చాలా సెన్సిటివ్గా ఉంటుంది. అలాంటి పదాలు పట్టించుకోకపోతే నెమ్మదిగా నిలబడి పోతుంటాయి. అయితే పంచదార కూడా పెదాలపై దూరం చేయడానికి బాగా ఉపయోగపడుతుంది. పంచదార తో తరచుగా మీ పెదాలను స్క్రబ్ చేస్తూ ఉండడం వల్ల ఎరుపురంగు ఒక పెదాలు మీ సొంతం చేసుకోవచ్చు. పెదాలకు మాయిశ్చరైజర్ చాలా అవసరం. దీనివల్ల పెదాలు పగలకుండా ఉంటాయి. నల్లబడవు. ముఖానికి రాసినట్టే పెదాలకు కూడా రోజూ మాయిశ్చరైజర్ రాస్తుండాలి.

అప్పుడే పెదాలు పింక్ రంగులో మెరుస్తుంటాయి. నిమ్మకాయతో పెదాల్ని రోజూ మసాజ్ చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి. అలాగే పెదాలు మృదువుగా, పింక్ రంగులో మిళమిళలాడుతూ ఉండాలంటే తేనె, పంచదార మీగడ ఈ మూడింటిని కలిపి ఈ మిశ్రమాన్ని రోజూ పెదాలకు రాస్తుండాలి.

# పుదీనా ఆకులు ఇలా తిన్నారంటే....

పుదీనా ఆకులు ఇలా తిన్నారంటే ఏ సమస్య రాదు? పుదీనా ఆకులు ఆరోగ్యానికి చాలా మంచివి. రోజూ ఉదయాన్నే నిద్రలేచి, ఖాళీ కడుపుతో పుదీనా ఆకులను నమిలితే, దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి.ఎందుకంటే యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి.

అందువల్ల అవి మీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి. అందుకే మీరు ప్రతిరోజూ ఉదయం నిద్రలేచి పుదీనా నీటితో పుక్కిలిస్తే, దాని సహాయంతో మీరు నోటి దుర్వాసనను కూడా వదిలించుకోవచ్చు. దీనితో పాటు, నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఇవి సహాయపడతాయి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో పుదీనా ఆకులను నమలడం వల్ల మీ శరీరం సహజంగా డిటాక్స్ అవుతుంది, ఇది చర్మం సహజంగా మెరుస్తూ ఉండటానికి సహాయపడుతుంది. దీనితో పాటు, పుదీనాలో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మ ఇన్ఫెక్షన్, మొటిమలు ఇంకా మచ్చల సమస్యల నుండి కూడా మీకు ఉపశమనం ఇస్తాయి. పుదీనా ఆకులను ఖాళీ కడుపుతో ఒక నెల పాటు నమలడం వల్ల మీ జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. జీర్ణ ఎంజైమ్‌లను ప్రోత్సహించడం ద్వారా జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి పుదీనా పనిచేస్తుంది. ఈ ఆకుల సారం అజీర్ణం, కడుపునొప్పి ఇంకా అలాగే అన్ని జీర్ణ సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. పుదీనా ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో విటమిన్ ఎ, విటమిన్ సి, బి-కాంప్లెక్స్, ఫాస్ఫరస్, కాల్షియం ఇంకా అలాగే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు పుదీనాలో ఐరన్,




పొటాషియం, మాంగనీస్ కూడా పుష్కలంగా లభిస్తాయి. దీనితో పాటు, ఈ ఆకులలో తక్కువ మొత్తంలో కేలరీలు, ప్రోటీన్లు ఇంకా కొవ్వులు ఉంటాయి. అలాంటి పరిస్థితిలో, మీరు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో పుదీనా ఆకులను నమిలితే లెక్కలేనన్ని లాభాలు పొందుతారు. ఇలా పుదీనాలో చాలా రకాల పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.

అందువల్ల అవి మీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి. అందుకే మీరు ప్రతిరోజూ ఉదయం నిద్రలేచి పుదీనా నీటితో పుక్కిలిస్తే, దాని సహాయంతో మీరు నోటి దుర్వాసనను కూడా వదిలించుకోవచ్చు. దీనితో పాటు, నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఇవి సహాయపడతాయి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో పుదీనా ఆకులను నమలడం వల్ల మీ శరీరం సహజంగా డిటాక్స్ అవుతుంది, ఇది చర్మం సహజంగా మెరుస్తూ ఉండటానికి సహాయపడుతుంది.

# ఈ పండుతో ఎన్నో రోగాలు మాయం?

గుండెకు మేలు చేసే ఈ పండుతో ఎన్నో రోగాలు మాయం ?మన గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం ఖచ్చితంగా చాలా ముఖ్యం. ఎందుకంటే ఫైబర్ బ్లడ్ లిపిడ్లు, రక్తపోటు ఇంకా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇవన్నీ కూడా గుండె జబ్బుల ప్రమాదాన్ని ఈజీగా తగ్గిస్తాయి. పైగా ఈ స్టార్ ఫ్రూట్‌లో కేలరీలు చాలా తక్కువ. ఇది బరువు తగ్గడంలో కూడా చాలా బాగా సహాయపడుతుంది.

విటమిన్ సి కలిగిన స్టార్ ఫ్రూట్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ గుణాలు కలిగిన పండు. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారం గుండె జబ్బులు, అనేక రకాల క్యాన్సర్‌లతో సహా అనేక ఆరోగ్య పరిస్థితుల నుండి రక్షించడంలో సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ స్టార్ ఫ్రూట్ విటమిన్లు, మినరల్స్ మరియు ఫైబర్ అధికంగా ఉండే పండు. దీన్ని గుండె, జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, పనితీరుకు మేలు చేస్తుంది. ఒక పెద్ద స్టార్ ఫ్రూట్‌లో 3.5 గ్రాముల ఫైబర్ అనేది ఉంటుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే అధిక ఫైబర్ ఆహారం తీసుకోవడం వల్ల పెద్దప్రేగు క్యాన్సర్, ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి వంటి జీర్ణ సమస్యల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఈ స్టార్ ఫ్రూట్‌లో ఫ్లేవనాయిడ్స్,



ప్రోయాంతోసైనిడిన్స్, బి-కెరోటిన్, గల్లిక్ యాసిడ్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో వివిధ రకాల మొక్కల సమ్మేళనాలు ఉన్నాయి. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల శరీరం సహజ యాంటీఆక్సిడెంట్ రక్షణను మెరుగుపరుస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.




# స్పిరిట్ కోసం హాలీవుడ్ విలన్?






ప్రభాస్ 'కల్కి 2898ఏడీ' స్పీడ్ మామూలుగా లేదు. ఇప్పటికే వెయ్యికోట్ల మార్క్‌కు చేరవగా వచ్చేసింది. మరి ఈ వేగానికి బ్రేక్ ఎక్కడ పడుతుందో ఇప్పుడైతే ఎవరికీ క్లారిటీ లేదు. ఈ ప్రయాణంలో ఎన్ని రికార్డులు బద్దలవుతాయో కూడా చెప్పలేం. ఇప్పటికే పాన్ ఇండియా సూపర్‌స్టార్‌గా ఎదిగిన ప్రభాస్, 'కల్కి 2898ఏడీ' దెబ్బకి పాన్‌వరల్డ్ సూపర్‌స్టార్‌గా మారారని పలువురు అభిప్రాయపడుతున్నారు. అందుకేనేమో దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా తన 'స్పిరిట్' సినిమాను పాన్ వరల్డ్ స్థాయిలో తెరకెక్కించేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఈ సినిమా బడ్జెట్ మూడొందల కోట్ల పైనే అని తెలుస్తున్నది. టి.సిరీస్, భద్రకాళి ప్రొడక్షన్స్ కలిసి నిర్మించనున్న ఈ పాన్ వరల్డ్ సినిమాలో విలన్‌గా హాలీవుడ్ స్టార్ విలన్ లీ డాంగ్ సిక్‌ని తీసుకునేదుకు నిర్ణయించారట. అప్పుడే ఆయనతో సంప్రదింపులు కూడా మొదలయ్యాయని సమాచారం. ట్రైన్ టూ బూసాన్, మార్వెల్ సిరీస్ ఎటర్నల్ సినిమాల ద్వారా ఈ సౌత్ కొరియన్ యాక్టర్ ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా కథ ఇంటర్నేషనల్ స్థాయిలో ఉంటుందట. అందుకే హాలీవుడ్ నటులపై దృష్టిసారించారు సందీప్‌రెడ్డి వంగా. ఇందులో ప్రభాస్ రెండు భిన్న కోణాల్లో కనిపిస్తారట. అందులో ఒకటి రఫ్ అండ్ రగ్గడ్‌గా ఉంటే.. రెండోది ట్కస్టైలిష్‌గా ఉంటుందట. ఇందులో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్‌ఆఫీసర్‌గా కనిపిస్తారని గతంలో సందీప్‌రెడ్డి చెప్పారు. మరి ఈ రెండు గెటప్పుల్లో పోలీస్ గెటప్ దేనిదో తెలియాల్సివుంది. ఇందులో ప్రభాస్‌ది డ్యూయెల్ రోలా? లేక ఒకే పాత్రలో రెండు పార్శ్వాలుంటాయా? అనే విషయంలో కూడా క్లారిటీ రావాల్సివుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో సెట్స్‌కి వెళ్లే అవకాశం ఉంది.

# ఇద్దరి మధ్య అగ్గి రాజుకుంది

'యానిమల్' చిత్రంతో త్రిప్తి దిమ్రీ ఫేట్ ఓవర్‌నైట్ మారిపోయింది. 'యానిమల్'లో నటనకు ప్రజాదరణ పొందినప్పటి నుండి అన్ని పరిశ్రమల్లో త్రిప్తీ పేరు చర్చనీయాంశమైంది. ఈ విజయం తర్వాత నేషనల్ క్రష్ గా వెలిగిపోతోంది. తదుపరి వరుసగా క్రేజీ చిత్రాల్లో నటిస్తూ త్రిప్తి బిజీ స్టార్ గా మారింది. ఈ భామ తదుపరి విక్కీ కౌశల్, అమీ విర్క్ లతో కలిసి 'బాడ్ న్యూజ్'లో నటించింది. ఈ మూవీ ట్రైలర్ ఇటీవల విడుదలై మాస్ క్లాస్ వర్గాల్ని విపరీతంగా ఆకట్టుకుంది. ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించే పాత్రతో మెస్మరైజ్ చేసింది త్రిప్తి. బాడ్ న్యూజ్ ట్రైలర్ లో జెన్-జెడ్ బి-టౌన్ బ్యూటీ లుక్ గురించి చాలా చర్చించుకుంది యూత్. ఇప్పుడు ఇదే సినిమా నుంచి సింగిల్స్ విడుదల కానున్నాయి. తాజాగా ఈ మూవీ నుంచి 'జానమ్..' అంటూ సాగే పాటను జూలై 9న విడుదల చేయనున్నారు. ఇదే విషయాన్ని రివీల్ చేస్తూ రిలీజ్ చేసిన తాజా పోస్టర్, గ్లిప్స్ వైరల్ గా దూసుకెళుతోంది. ఈ పోస్టర్, వీడియోలో విక్కీతో త్రిప్తి రొమాంటిక్ ఫోజులు గిలిగింతలు పెడుతోంది. పూల్ లో త్రిప్తి బికినీలో కనిపించగా, తనతో రొమాన్స్ లో బిజీగా ఉన్న విక్కీ కౌశల్ ఫోజ్ అగ్గి రాజేస్తోంది. త్రిప్తీ సెన్సిటివ్ షిమ్మర్ డ్రెస్ లో హాట్‌గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్, గ్లిప్స్ ఇంటర్నెట్‌లో వైరల్ గా మారుతోంది.



## రాధిక 3.0గా ప్రియాంక?

టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలు సక్సెస్ సాధించడం చాలా అరుదు. కానీ ప్రియాంక జవాల్కర్ తొలి సినిమా 'టాక్సీవాలా'తోనే హిట్ కొట్టేసి, లక్కీ హీరోయిన్ అనిపించుకుంది. చూడ్డానికి నార్త్ అమ్మాయిలా ఉండటం కూడా ప్రియాంకకు కలిసొచ్చిందని చెప్పాలి. రెండో సినిమా 'ఎస్ఆర్ కళ్యాణమండపం'తో ద్వితీయ విఘ్నాన్ని కూడా దాటేసింది. హిట్టయిన రెండూ చిన్న సినిమాలే కావడంతో ప్రియాంకకు అవకాశాలు పెద్దగా రాలేదు. అయితే.. అందుతున్న సమాచారం ప్రకారం ఈ అందాలభామ బంపర్‌ఆఫర్ కొట్టేసిందని తెలుస్తున్నది. 'టిల్లు స్కేర్'లో క్షణకాలం మెరిసిన ప్రియాంక, 'టిల్లు క్యూబ్'లో రాధిక 3.0గా కనిపించనుందని ఇన్‌సైడ్ టాక్. 'డీజే టిల్లు'లో రాధికగా నేహాశెట్టి నటించింది. ప్రస్తుతం అందరూ ఆమె పేరును మర్చిపోయి, రాధిక అనే పిలుస్తున్నారు. 'టిల్లు స్కేర్'లో కథానాయిక లిల్లీగా అనుపమాపరమేశ్వరన్ నటించినా, ఆమెను అందరూ రాధిక 2.0 అనే పిలుస్తున్నారు. ఇప్పుడు 'టిల్లూ క్యూబ్'లో ప్రియాంక జవాల్కర్ నటించనున్నట్టు వార్తలు బలంగానే వినిపిస్తున్నాయి. ఇదే నిజమైతే ఈ ముద్దుగుమ్మ కూడా రాధిక 3.0గా మారిపోవడం ఖాయం. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ వేరే సినిమా పనిలో బిజీగా ఉన్నారు. ఆ సినిమా తర్వాత 'టిల్లూ క్యూబ్' ఉంటుందని తెలుస్తున్నది.



## ఆగస్టు 2న ఉషా పరిణయం విడుదల

తెలుగు చిత్రపరిశ్రమలో ప్రముఖ దర్శకుల్లో కె. విజయ్ భాస్కర్ ఒకరు. విజయ్ భాస్కర్ అద్భుతమైన సృజనాత్మకత సామర్థ్యం ఉన్న డైరెక్టర్.ఫ్యామిలి ఎంటర్ టైనర్ చిత్రాలు చేయడంలో ఆయనకు మంచి పేరుంది. విజయ్ భాస్కర్ తీసిన సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. తన దర్శకత్వంలో రూపొందిన నువ్వే కావాలి,మన్మథుడు, మల్లీశ్వరి వంటి ఫ్యామిలి ఎంటర్ టైనర్ చిత్రాలు ప్రేక్షకుల లోబాగా ప్రాచుర్యం పొందాయి. మళ్లీ ఆయన స్వీయ దర్శకత్వంలో మరో సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలి ఎంటర్ టైనర్ రాబోతుంది. 'ఉషా పరిణయం ' అనే టైటిల్ తో మరో ఫ్యామిలి ఎంటర్ టైనర్ ను విడదలకు సిద్దం చేశారు. లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది చిత్రం ఉపశీర్షిక. ఈ చిత్రాన్ని విజయభాస్కర్ క్రాఫ్ట్ ప్రొడక్షన్ సంస్థ నిర్మిస్తుంది. విజయ్ భాస్కర్ తన తనయుడు శ్రీ కమల్ ను కథానాయకుడిగా పరిచయం చేస్తున్నాడు. ఈ చిత్రంలో కథానాయికగా తాన్వి ఆకాంక్ష అనే తెలుగమ్మాయిన పరిచయం కాబోతుంది .ఆగష్టు 2 చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు చిత్ర బృందం వెల్లడించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'సరికొత్త ప్రేమ కథతో అన్నీ ఎమోషన్స్ తో ఉండే మంచి లవ్ స్టోరీ ఇది అందరికి నచ్చుతుంది ,ఈ చిత్రం ప్రేమకు నేనిచ్చే డెఫినేషన్ ,ఇదొక మంచి లవ్ స్టోరీ ,సినిమా లవర్స్ కు ఇదొక విందు భోజనంలా ఉంటుందన్నారు.. ఈ చిత్రం ఆగష్టు 2 న ప్రేక్షకుల ముందుకు రానుందని దర్శకుడు వెల్లడించారు.. ఇటీవల విడుదలైన పాటలకు ,టీజర్ కు మంచి స్పందన వచ్చింది 'అన్నారు. శ్రీ కమల్ ,తాన్వి ఆకాంక్ష,సూర్య,రవి,శివతేజ, అలీ, వెన్నెల కిశోర్ ,శివాజీ రాజా,ఆమని, సుధ, ఆనంద్, చక్రపాణి, రజిత, బాలకృష్ణ, సూర్య, మధుమణి, ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ లవ్ స్టోరీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కనున్న ఈ సినిమాకు సంగీతం: ఆర్ ఆర్ ధ్రువన్ ,డీఓపీ: సతీష్ ముత్యాల , ఎడిటింగ్: ఎమ్ ఆర్ వర్మ,దర్శకత్వం- నిర్మాత : కె. విజయ్ భాస్కర్.



# ఆరోగ్య రంగానికి ఆ హోదా దక్కేనా..? జీఎస్టీ తగ్గింపుపైనే ఆశలన్నీ..!




మరికొన్ని రోజుల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అయితే వివిధ రంగాల వారు ఈ బడ్జెట్‌లోని అంశాలపై చాలా ఆశలు పెట్టుకున్నారు. వృద్ధిని వేగవంతం చేయడానికి రాబోయే యూనియన్ బడ్జెట్‌లో హాస్పిటాలిటీ రంగానికి పరిశ్రమ హోదా కల్పించాలనే డిమాండ్‌కు ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వ ఆమోద ముద్ర వేస్తుందా? అని ఆ రంగ నిపుణులు వేచి చూస్తున్నారు.

హాస్పిటాలిటీ రంగం దేశ జీడీపీకి గణనీయమైన సహకారాన్ని అందించిందని, కార్మిక, మూలధన ఆధారంగా పని చేసే ఈ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో హాస్పిటాలిటీ రంగ నిపుణులు ఏయే మినహాంపులు కోరుతున్నారో..? ఓ సారి తెలుసుకుందాం. జీడీపీ ఉపాధి, విదేశీ మారకపు రాబడులకు పరిశ్రమకు సంబంధించిన గణనీయమైన సహకారాన్ని హాస్పిటాలిటీ రంగం అందిస్తుందని, పారిశ్రామిక హోదా లేకుండా పరిశ్రమ దాని వృద్ధిని నడపడానికి సహాయంగా నిలకడగా పురోగమించదని నిపుణులు చెబుతున్నారు.

గత నెలలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ప్రీ-బడ్జెట్ సమావేశంలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) అధ్యక్షుడు సంజీవ్ పూరి, ఐటీసీ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కూడా ఈ రంగానికి "పరిశ్రమ" అనే ట్యాగ్ ఇవ్వమని సూచించారు. తర్వాత ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా కూడా అన్ని వర్గాలలోని హోటళ్లకు మౌలిక సదుపాయాల హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరింది.

కేంద్రం ఈ రంగంపై వస్తు సేవల పన్ను తగ్గించాలని, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ఎక్కువ నిధులు కేటాయించాలని, సుస్థిర పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రోత్సాహకాలు అందించాలని కూడా కోరారు. ప్రస్తుతం హోటళ్లు మరియు రెస్టారెంట్లలోని వివిధ సేవలు వేర్వేరు జీఎస్టీ స్లాబ్‌లను అమలు చేస్తున్నారు. అన్ని వర్గాలకు 12 శాతం రేటు విధించాలని ఎఫ్‌హెచ్‌ఆర్‌ఏఐ తెలిపింది.

# మైక్రోసాఫ్ట్ కీలక నిర్ణయం.. ఉద్యోగుల్లో మళ్ళీ మొదలైన భయం




ఇప్పుడిప్పుడే టెక్ కంపెనీలు కోలుకుంటున్నాయి. ఉద్యోగులను ఆఫీసులకు రప్పిస్తున్నాయి. అంతా సజావుగా సాగుతున్న వేళ ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మళ్ళీ ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది.ఎవరి ఉద్యోగం ఊడుతుందో తెలియక..

కంపెనీలోని ఉద్యోగులలో ఒక్కసారిగా భయం మొదలైంది.వైర్డ్ గీక్ నివేదిక ప్రకారం.. ప్రొడక్ట్, ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ విభాగంలో కోతలు ఉండవచ్చని తెలుస్తోంది. అయితే ఎంత మందిని తొలగించనున్నారు, ఎప్పుడు తొలగించనున్నారు అనే విషయాలు అధికారికంగా వెల్లడికాలేదు. వ్యాపారాన్ని నిర్వహించడంలో శ్రామిక శక్తి సర్దుబాట్లు తప్పనిసరి. సంస్థ భవిష్యత్తు కోసం ఈ తొలగింపు చేపడుతున్నట్లు తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ 2023లో కూడా లేఆఫ్స్ కింద ఉద్యోగులను తొలగించింది. ఈ ఏడాది ప్రారంభంలో మైక్రోసాఫ్ట్ తన గేమింగ్ విభాగంలో 2,000 ఉద్యోగాలను తగ్గించింది. గత నెలలో కంపెనీ అజూర్‌లోని పాత్రలతో సహా దాదాపు 1000 స్థానాలపై ప్రభావం చూపిన రౌండ్ తొలగింపులను చేపట్టింది. గత కొన్ని రోజులుగా కంపెనీ వేలాదిమంది ఉద్యోగులను తొలగించింది. ఇప్పుడు మరోమారు సంస్థ తీసుకున్న నిర్ణయం ఉద్యోగుల్లో భయాన్ని కలిగిస్తోంది.

# ఇకపై గ్యాస్ సిలిండర్లకు క్యూఆర్ కోడ్.....



ఎల్‌పీజీ సిలిండర్లకు త్వరలో క్యూఆర్ కోడ్ ఇవ్వాలనే ప్రతిపాదనపై చర్చ జరుగుతోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. గ్యాస్ సరఫరాలోని అవకతవకలను తగ్గించేందుకు, వంట గ్యాస్ సిలిండర్‌ల ట్రాకింగ్ కోసం, ఏజెన్సీల ఇన్‌వెంటరీ నిర్వహణకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు.గ్యాస్ సిలిండర్ల క్యూఆర్ కోడ్ ముసాయిదాను గ్యాస్ సిలిండర్ రూల్స్ జీసీఆర్‌లో పొందుపరిచినట్లు మంత్రి చెప్పారు.

త్వరలో దీనిపై తుది నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందనీ గ్యాస్ సరఫరాలోని అవకతవకలను తగ్గించేందుకు, వంట గ్యాస్ సిలిండర్‌ల ట్రాకింగ్ కోసం ఈ క్యూఆర్ కోడ్ ఎంతో ఉపయోగపడుతుందని గోయల్ అన్నారు. నివాసాలకు 30-50 మీటర్లలోపు కూడా పెట్రోల్ పంపులు పని చేసేలా, అవసరమైన భద్రతా చర్యల నమూనా రూపొందించాలని మంత్రి పెట్రోలియం అండ్ ఎక్స్‌ప్లోజివ్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ పెసో ను ఆదేశించారు. ఇందుకోసం కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి సీపీసీబీ మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. పరిశ్రమ ప్రోత్సాహక, అంతర్గత వాణిజ్య విభాగం %-% డీపీఐఐటీ కింద పని చేసే పెసో, 1884 ఎక్స్‌ప్లోజివ్స్ చట్టం, 1934 పెట్రోలియం చట్టం నిబంధనలను నియంత్రించే కీలక బాధ్యతను పర్యవేక్షిస్తుంది. పెసో మంజూరు చేసిన లైసెన్సింగ్ ఫీజులో మహిళా పారిశ్రామికవేత్తలకు 80 శాతం, ఎంఎస్‌ఎంఈలకు 50 శాతం రాయితీని ప్రకటిస్తున్నట్లు మంత్రి వివరించారు.

# షియోమీ ఎస్‌యూ7 ఈవీ బెంగళూరులో ప్రదర్శన..



చైనా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం షియోమీ తన ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ ను విస్తరించుకునేందుకు భారత్ పై కన్నేసింది. ఎంజీ మోటార్ (ఎస్ ఏఐసీ యూనిట్)? ప్రపంచ వ్యాప్తంగా ఆటోరంగంలోకి ప్రవేశించేందుకు 10 బిలియన్ డాలర్లను బెట్టింగ్ చేస్తున్న ఈ సంస్థ నిశ్శబ్దంగా తన నూతన ఎలక్ట్రిక్ కారు (ఎస్‌యూ 7) ను భారతదేశానికి తీసుకువచ్చింది. దీన్ని బెంగళూరులో ప్రదర్శనకు ఉంచింది.

భారత కార్ల మార్కెట్ లో షియోమి ఎంట్రీ ఇచ్చేందుకు ఇది ముందడుగు కావచ్చని విశ్లేషకులు చెప్తుండగా.. చైనాలో మార్చిలో డెలివరీలు ప్రారంభించిన ఈ వాహనానికి ప్రారంభ మార్కెట్లలో ఒకటిగా కంపెనీ భారత్ ను ఎంచుకోవడం 'చాలా తొందరపాటు చర్చే అని' కొందరు అంటున్నారు. మార్కెట్ అవకాశాలను అంచనా వేస్తున్నామని, కారును వెంటనే ఇండియా తీసుకువచ్చే ఆలోచన లేదని షియోమీ తెలిపింది. మార్కెట్ అవకాశాలను నిరంతరం పర్యవేక్షిస్తూనే, భారత్ కోసం తమ ప్రధాన ఉత్పత్తి మార్గాలపై దృష్టి పెడతామని కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. మోడల్ ఎస్‌యూ 7 (స్పీడ్ అల్ట్రా) షియోమీ సీఈవో లీ జూన్ పెంపుడు ప్రాజెక్ట్, బేస్ మోడల్ కు 30,000 డాలర్ల (సుమారు రూ. 25 లక్షలు) కంటే తక్కువ ధర కలిగి ఉంది, ఇది చైనాలో టెస్లా మోడల్ 3 బేస్ మోడల్ కంటే దాదాపు 4,000 డాలర్లు (రూ. 3.3 లక్షలు) తక్కువగా ఉంటుంది. ఎస్‌యూ7 రెండు వెర్షన్లలో వస్తుంది - ఒకటి ఒక్కసారి ఛార్జ్ తో 668 కిలో మీటర్ల వరకు డ్రైవింగ్ రేంజ్ తో. మరొకటి 800 కిలో మీటర్ల వరకు పరిధితో వస్తుంది. ఈ కారు కొన్ని వారాల క్రితం దేశానికి దిగుమతి చేయబడింది.

షియోమీ దేశంలోకి ప్రవేశించి దశాబ్దం పూర్తవుతున్న సందర్భంగా కంపెనీ ఎగ్జిక్యూటివ్ లు దీన్ని బెంగళూరులో ప్రదర్శించేందుకు ఉత్సాహంగా ఉన్నారు.

'ఒక బ్రాండ్ గా షియోమీ తన బలాన్ని ప్రదర్శించడం, ప్రస్తుతం దాని అతిపెద్ద వినియోగదారు ఉత్పత్తి అయిన స్మార్ట్ ఫోన్లను మించి వైవిధ్యమైన ఉత్పత్తి పోర్ట్ ఫోలియోను చూపించడం దీని ఆలోచన' అని కొన్ని వర్గాలు మీడియాకు తెలుపుతున్నాయి. సెల్ ఫోన్, కారుతో పాటు మరికొన్ని కొత్త కేటగిరీల్లోకి ప్రవేశించేందుకు కంపెనీ ఉత్సాహం చూపుతుందని కంపెనీ యాజమాన్యం తెలుపుతుంది.

మోడల్ ఎస్‌యూ 7 (స్పీడ్ అల్ట్రా) షియోమీ సీఈవో లీ జూన్ పెంపుడు ప్రాజెక్ట్, బేస్ మోడల్ కు 30,000 డాలర్ల (సుమారు రూ. 25 లక్షలు) కంటే తక్కువ ధర కలిగి ఉంది, ఇది చైనాలో టెస్లా మోడల్ 3 బేస్ మోడల్ కంటే దాదాపు 4,000 డాలర్లు (రూ. 3.3 లక్షలు) తక్కువగా ఉంటుంది.

# స్విగ్గీలో కూడా ఆ ఫీచర్ వచ్చేస్తోంది.. ఇకపై పేమెంట్స్ మరింత ఈజీ




దేశంలో 'యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్' (యూపీఐ) సేవలు భారీగా పెరుగుతున్నాయి. రకరకాల యూపీఐ యాప్స్ అందుబాటులోకి వస్తున్నాయి.

దీంతో ప్రతీ ఒక్కరూ కచ్చితంగా యూపీఐ పేమెంట్స్ చేస్తున్నారు.చిన్న టీ కొట్టు నుంచి పెద్ద పెద్ద సూపర్ మార్కెట్ల వరకు అన్నింటిలో యూపీఐ పేమెంట్స్‌ను స్వీకరిస్తున్నారు. దీంతో గూగుల్‌పే, ఫోన్‌పే, పేటీఎమ్ వంటివి మాత్రమే కాకుండా అన్ని రకాల బ్యాంకులు సొంతంగా యూపీఐ పేమెంట్ ఫీచర్లను ప్రవేశపెడుతున్నాయి.

ఈ క్రమంలోనే తాజాగా ఫుడ్ డెలివరీ యాప్స్ సైతం ఈ రంగంలోకి అడుగుపెట్టాయి. ప్రముఖ ఫుడ్ డెలివరి యాప్ జొమాటో ఇప్పటికే యూపీఐ సేవలను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే తాజాగా మరో ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ సైతం యూపీఐ సేవలను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది.

ప్రస్తుతం స్విగ్గీలో ఏదైనా ఫుడ్ ఆర్డర్ చేసుకుంటే యూపీఐ పేమెంట్ చేయాలంటే మరో యాప్‌లోకి వెళ్లాల్సిన అవసరం ఉంది. అయితే ఇకపై ఆ సమస్య లేకుండా స్విగ్గీ యాప్‌లోనే పేమెంట్స్ చేసుకోవచ్చు.

పేమెంట్ ఫెయిల్యూర్ రిస్క్ తగ్గడంతో పాటు యూజర్ వెంటనే పేమెంట్ చేసే విధంగా ఈ ఫీచర్‌ను తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఇక స్విగ్గీ ఈ సేవలను యస్ బ్యాంక్, జస్పే భాగస్వామ్యంతో తీసుకొస్తోంది. అయితే జొమాటో తీసుకొచ్చిన యూపీఐ సేవలు పూర్తి స్థాయిలో గూగుల్ పే, ఫోన్‌పే తరహాలో పనిచేస్తాయి. జొమాటో ఇందుకోసం ఆర్‌బీఐ నుంచి అనుమతులు సైతం తీసుకుంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం టెస్టింగ్ స్టేజ్‌లో ఉన్న ఈ కొత్త ఫీచర్‌ను త్వరలోనే యూజర్లకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నెల రోజుల నుంచి ఎంపిక చేసిన కొందరు యూజర్లకు ఈ ఫీచర్‌ను అందించారు.

లోటుపాట్లను సరిద్దుకొని స్విగ్గీ యూపీఐ సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తాయని నిర్వాహకులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే యూపీఐ సేవలను ఇప్పటికే ఈకామర్స్ సంస్థలన్నీ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు సైతం నేరుగా తమ యాప్‌లోనే పేమెంట్స్ చేసే విధానాన్ని తీసుకొచ్చాయి. దేశంలో భారీగా పెరుగుతోన్న డిజిటల్ మార్కెట్‌ను హస్తగతం చేసుకోవాలని కంపెనీలు భావిస్తున్నాయి.

# కార్ల రిటైల్ అమ్మకాలకు వడదెబ్బ...!




భారత్‌లో ప్రయాణికుల వాహనాల (పీవీ- కార్లు, ఎస్‌యూవీలు, వ్యాన్లు) రిటైల్ విక్రయాలు జూన్‌లో నెమ్మదించాయి.తీవ్ర వేడి, ఉక్కబోత కారణంగా షోరూములకు ప్రజలు 15% తక్కువగా రావడమే ఇందుకు కారణమని వాహన డీలర్ల సమాఖ్య ఫాడా పేర్కొంది. 2023 జూన్‌లో 3,02,000 పీవీలకు ఆర్‌టీఏ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ జరగ్గా, గత నెలలో 7% తక్కువగా 2,81,566 పీవీలే రిజిస్టర్ అయ్యాయని తెలిపింది. దేశంలో 1700 ఆర్‌టీఏ కార్యాలయాలుండగా, 1567 కార్యాలయాల నుంచి సేకరించిన వివరాలతో ఫాడా ఈ నివేదిక రూపొందించింది. వాహనాలు అందుబాటులోనే: గిరాకీకి తగ్గట్లుగా వాహనాల లభ్యత పెరిగింది. రాయితీలూ కొనసాగాయి. అయితే రుతు పవనాల రాక ఆలస్యం కావడం, ఎండ వేడిమి అధికంగా ఉండడంతో..

వాహన షోరూమ్‌లకు వచ్చే వారి సంఖ్య 15% తగ్గిందని ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. 'పరిశ్రమ వృద్ధి నెమ్మదించొచ్చు': వాహనం కోసం వినియోగదార్ల విచారణలు తగ్గడంతో పాటు, కొనుగోలు నిర్ణయాలను వాయిదా వేసుకోవడం వల్ల సవాళ్లు ఎదురవుతున్నాయని డీలర్ల నుంచి సమాచారం అందినట్లు ఆయన తెలిపారు. వాహన నిల్వల స్థాయి కూడా జీవనకాల గరిష్ఠమైన 62-67 రోజులకు చేరిందని వివరించారు. పండగ సీజనుకు ఇంకా సమయం ఉన్నందున, ఉత్పత్తిపై వాహన తయారీదార్లు జాగ్రత్తగా వ్యూహాలు రచించుకోవాలనిబీ తద్వారా అధిక వడ్డీ వ్యయాల ఒత్తిడి తగ్గించుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగం, మౌలిక ప్రాజెక్టుల మందగమనానికీ అధిక ఉష్ణోగ్రతలు కారణంగా నిలవడంతో, వాహన పరిశ్రమ వృద్ధి కూడా నెమ్మదించొచ్చని ఆయన అంచనా వేశారు.

# స్టీల్ డిమాండ్‌లో 7.3 శాతం వృద్ధి...



వచ్చే దశాబ్దకాలంలో స్టీల్ డిమాండ్ ప్రతీ ఏడాది సగటున 5-7.3 శాతం పెరగొచ్చని అంచనా. శుక్రవారం హైదరాబాద్‌లో ఇండియన్ స్టీల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టీల్ ఇన్‌ఫ్రాబిల్డ్ రెండో ఎడిషన్ సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డెలాయిట్ ఓ రిపోర్ట్‌ను ప్రవేశపెట్టింది. 2033-34 నాటికి దేశంలో 221-275 మిలియన్ టన్నుల స్టీల్ అవసరం అవుతుందని అంచనా. 2022-23లో ఉక్కు వినియోగంలో 41 శాతం వాటాతో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్నాటక, తమిళనాడు టాప్‌లో ఉన్నాయి. 2013-14 నుంచి 2023-24 కాలంలో ప్రతీ ఏడాది స్టీల్ వినియోగంలో 5.67 శాతం చొప్పున పెరుగుదల చోటు చేసుకుంది. 2022-23లో తెలంగాణలో స్టీల్ వినియోగం ఏకంగా 15.75 శాతం పెరిగి 5,475 మిలియన్ టన్నులుగా చోటు చేసుకుందని ఈ రిపోర్ట్ వెల్లడించింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.6500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రభుత్వ రంగంలోని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) సిఎండి అమరెందు ప్రకాష్ తెలిపారు. 2030 నాటికి విస్తరణ కోసం రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల వ్యయం చేయనున్నామన్నారు. ఈ సదస్సుకు ఉక్కు మంత్రిత్వ శాఖ, వరల్డ్ స్టీల్ అసోసియేషన్ మద్దతు అందిస్తున్నాయి. కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి నాగేంద్ర నాథ్ సిన్హా, ఐఎస్ఎ ప్రెసిడెంట్ నవీన్ జిందాల్, జెఎస్‌డబ్ల్యు స్టీల్ సిఇఒ జయంత్ ఆచార్య సహా వివిధ ఇన్‌ఫ్రా కంపెనీల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి వెబ్ ఆప్షన్లు

హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజనీరింగ్‌లో వెబ్ ఆప్షన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభం కానుంది. ఈ ఏడాది కన్వీనర్ కోటాలో 70,307 సీట్లు ఉండగా ఇందులో 21,599 సీట్లు సిఎస్‌ఇలోనే ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ఐటిలో మాంద్యం భయాలున్నా..సిఎస్‌ఇ సీట్లు మాత్రం మొత్తం ఇంజనీరింగ్ సీట్లలో సింహభాగం ఉండడం



విశేషం.విద్యార్థులు ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లను జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. విద్యార్థులు అయోమయానికి గురి కాకుండా నిపుణుల సలహాలతోనే ఆప్షన్లను ఎంపిక చేసుకోవాలి.

**కన్వీనర్ కోటాలో 70,307 ఇంజనీరింగ్ సీట్లు**

**అత్యధిక సీట్లు సిఎస్‌ఇలోనే కొనసాగుతున్న ఇంజనీరింగ్ కౌన్సెలింగ్**

రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 70,307 ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయని సాంకేతిక విద్యాశాఖ వెల్లడించింది. 16 యూనివర్సిటీ కాలేజీలు, ప్రైవేట్ యూనివర్సిటీలలో 7,153 ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయని తెలిపింది. రెండు ప్రైవేటు వర్సిటీల్లో 1,260 సీట్లు ఉ న్నాయని వెల్లడించింది. ఈ విద్యాసంవత్సరం జెఎన్‌టియుహెచ్, ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ వర్సిటీతో పాటు ప్రైవేట్ యూనివర్సిటీలలో మొత్తం 98,296 సీట్లు అందుబాటులో ఉండగా,70 శాతం కన్వీనర్ కోటా కింద 70, 307ఇంజినీరింగ్ సీట్లు ఉన్నాయని స్పష్టం చేసింది. అత్యధికంగా సిఎస్‌ఈలో 21,599.. ఇసిఇ లో 10,398 సీట్లు ఉన్నట్లు సాంకేతిక విద్యాశా ఖ వెల్లడించింది. అలాగే సిఎస్‌ఇ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్)లో 11, 196 సీట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డా టా సైన్స్‌లో 1365 సీట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్‌లో 606 సీట్లు, సిఎస్‌ఇ(సైబర్ సెక్యూరిటీ ఇంక్లూడింగ్ బ్లాక్ చైన్ టెక్నాలజీ)లో 126 సిఎస్‌ఇ(సైబర్ సెక్యూరిటీ) లో 1,344 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపింది.ఇంజనీరింగ్ సీట్లలో ఈ విద్యాసంవత్సరం సంప్రదాయ బ్రాంచీలైన సివిల్ ఇంజనీరింగ్‌లో 3231 సీట్లు అందుబాటులో ఉండగా, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 2979 సీట్లు అందుబాటు లో ఉన్నాయి. అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో 3705, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో 4202 సీట్లు అందుబాటులోఉన్నట్లు సాంకేతిక విద్యాశాఖ వెల్లడించింది.రాష్ట్రంలో 19 యూనివర్సిటీ కాలేజీల్లో 5,343 ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులో ఉండగా, అందులో అత్యధికంగా జెఎన్‌టియుహెచ్‌లోని తొమ్మిది కాలేజీ ల్లో 3,150 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఆ తర్వాత కాకతీయ యూనివర్సిటీలోని మూడు కాలేజీల్లో 1,080 సీట్లు అందుబాటులో ఉండ గా, ఉస్మానియా యూనివర్సిటీలోని రెండు కాలేజీల్లో 630 సీట్లు, మహాత్మాగాంధీ వర్సిటీలోని ఒక కాలేజీలో 240, జెఎన్‌ఎఎఫ్‌ఎయులోని ఒక కాలేజీలో 60 అందుబాటులో ఉన్నట్లు సాంకేతిక విద్యాశాఖ తెలిపింది. అదేవిధంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని రెండు కాలేజీల్లో 60 సీట్లు, పి.వి. నరసింహారావు ఉద్యానవన వర్సిటీలోని ఒక కా లేజీలో 23 సీట్లు ఉన్నాయి. అలాగే రెండు ప్రైవే ట్ యూనివర్సిటీల్లో 1,206 సీట్లు అందుబాటులో ఉన్నట్లు సాంకేతిక విద్యాశాఖ వెల్లడించింది.

**నేటి నుంచి ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్లు**

రాష్ట్రంలో ప్రస్తుతం ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ కొనసాగుతోంది. ఈ నెల 13వ తేదీ వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగనుండగా, సోమవారం(జూన్ 8) నుంచి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆదివారం వరకు 91,530 మంది విద్యార్థులు స్లాట్ బుకింగ్ చేసుకోగా, 25,041 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరైపట్లు ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు సోమవారం నుంచి ఈనెల 15వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అర్హులైన విద్యార్థులు త్వరగా ఫీజు చెల్లించి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**జాగ్రత్తగా ఆప్షన్లు ఎంపిక చేసుకోవాలి**

ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో విద్యార్థులు జాగ్రత్తగా వెబ్ ఆప్షన్లు ఎంపిక చేసుకోవాలని నిపుణులు సూచించారు. కళాశాలల పేర్లు, కోడ్‌లు ఒకే రకంగా ఉన్నప్పుడు నమోదులో అయోమయానికి గురైతే కోరుకున్న కళాశాలకు బదులు మరో కళాశాలలో సీటు లభించే ప్రమాదం ఉంది. బి.టెక్ సిఎస్‌ఇ బదులు పొరపాటుగా సిఎస్‌సి అని ఆప్షన్ ఇస్తే సైబర్ సెక్యూరిటీలో సీటు రావొచ్చు. ఉత్తమ ర్యాంకు వచ్చినా పొరపాట్ల కారణంగా ఎంతోమంది విద్యార్థులు నష్టపోతున్నారు. వెబ్ ఆప్షన్ల నమోదులో ఉదాసీనంగా వ్యవహరిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తొలి విడత కౌన్సెలింగే కీలకమని స్పష్టం చేస్తున్నారు. విద్యార్థులు మొదటి విడత కౌన్సెలింగ్‌లోనే కళాశాలలు, వాటి ఎప్‌సెట్ కోడ్‌లు, ఆసక్తి ఉన్న కోర్సులు, వాటి కోడ్‌లను వెబ్‌సైట్‌లో ఉన్న మాన్యువల్ ఆప్షన్ ఎంట్రీ ఫాంపై రాసుకొని ఆప్షన్లు నమోదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

### తెలంగాణ వివిధ కార్పొరేషన్లకు

# నూతన ఛైర్మన్ల నియామకం


హైదరాబాద్: పలు కార్పొరేషన్ల ఛైర్మన్ల నియామకంపై ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. 35 మంది ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం జివొ విడుదల చేసింది. రెండో రోజుల్లో కార్పొరేషన్ ఛైర్మన్లు బాధ్యతలు చేపట్టనున్నారు. మార్చి 15నే జివోలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. కానీ పార్లమెంట్ కోడ్ ఉన్న నేపథ్యంలో ఇవాళ తిరిగి విడుదల చేశారు.

మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్: శోభారాణి
వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్: ఎం వీరయ్య
విత్తనాభివృద్ధి ఛైర్మన్: అన్వేష్ రెడ్డి
ఆగ్రో పరిశ్రమల అభివృద్ధి సంస్థ: కాసుల బాలరాజు
సంగీత నాట్య అకడామీ ఛైర్‌పర్సన్: అలేఖ్య పుంజాల
ఎంబిసి కార్పొరేషన్ ఛైర్మన్: జైపాల్
ఆయిల సిడ్స్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్: జంగా రాఘవరెడ్డి
బిసి కార్పొరేషన్ ఛైర్మన్: నూతి శ్రీకాంత్
ఎస్‌సి కార్పొరేషన్ ఛైర్మన్: ఎన్ ప్రీతం
ఎస్‌టి కార్పొరేషన్ ఛైర్మన్: బెల్లయ్య నాయక్
గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్: కె తిరుపతి
మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్: ఎంఎ జబ్బార్
రాష్ట్ర సహకార సంఘం ఛైర్మన్: మానాల మోహన్‌రెడ్డి
గిడ్డంగుల సంస్థ ఛైర్మన్: నాగేశ్వర్ రావు
ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్: జ్ఞానేశ్వర్ ముదిరాజ్
మత్ససహకార సమాఖ్య ఛైర్మన్: మెట్టు సాయికుమార్
గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్-రియాజ్
అటవీ అభివృద్ధి ఛైర్మన్: పొదెం వీరయ్య
ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్: కాల్వ సుజాత
పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్: గురునాథ్ రెడ్డి
సెట్ విన్ ఛైర్మన్: గిరిధర్ రెడ్డి
హస్త కళల అభివృద్ధి ఛైర్మన్: నాయుడు సత్యనారాయణ
ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్: అనిల్
టిజిఐఐసి ఛైర్‌పర్సన్: నిర్మలా జగ్గారెడ్డి
వాణిజ్య ప్రోత్సాహక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్: ప్రకాశ్ రెడ్డి
సాంకేతిక సేవల అభివృద్ధి సంస్థ ఛైర్మన్: మన్నె సతీష్ కుమార్
పట్టణ ఆర్థిక మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్: చల్లా నరసింహారెడ్డి
శాతవాహన పట్టాణాభివృద్ధి సంస్థ ఛైర్మన్: కె నరేందర్ రెడ్డి
కాకతీయ పట్టాణాభివృద్ధి ఛైర్మన్: ఇ వెంకటరామిరెడ్డి
రహదారి అభివృద్ధి సంస్థ ఛైర్మన్: మల్‌రెడ్డి రంగారెడ్డి
పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్: పటేల్ రమేశ్ రెడ్డి
తెలంగాణ ఫుడ్స్ ఛైర్మన్: ఎంఎ ఫహీమ్


### పిల్లల ఆసుపత్రిపై రష్యా క్షిపణి దాడులు..

# ఉక్రెయిన్‌లో 20మంది మృతి

కీవ్: ఉక్రెయిన్ రాజధానిలో కీవ్‌లోని పిల్లల ఆసుపత్రితోసహా అనేక నివాస భవనాలపై రష్యా క్షిపణులు సోమవారం ఉదయం విరుచుకుపడడంతో కనీసం ఏడుగురు మరణించారు. ఉక్రెయిన్‌లోని వివిధ నగరాలపై రష్యా క్షిపణులు జరిపిన దాడులలో మరో 10 మందికిపైగా మరణించారు. వివిధ రకాలకు చెందిన 40కి పైగా క్షిపణులు ఉక్రెయిన్ నగరాలపై దాడి జరిపినట్లు ఆ దేశ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ వెల్లడించారు. దేశవ్యాప్తంగా సోమవారం ఉదయం రష్యా క్షిపణులు జరిపిన దాడిలో 20 మంది వరకు మరణించగా మరో 31 మంది గాయపడ్డారని ఆయన తెలిపారు. సెంట్రల్ నిప్రోపెట్రోవోస్క్ ప్రాంతంలో పేలుళ్లు జరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి. కీవ్‌లోని ఓక్‌మాడిట్ పిల్లల ఆసుపత్రిపై రష్యా క్షిపణి దాడులు జరిగాయని జెలెన్స్కీ తెలిపారు. కూలిపోయిన ఆసుపత్రి భవన శిథిలాల కింద ఎంతమంది చిక్కుకున్నారన్న విషయం ఇకంకా తెలియరాలేదని ఆయన చెప్పరు.



# ఆరు ప్రాజెక్టులపై ఫోకస్



హైదరాబాద్ : రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు. ఇప్పటికే నిధులు ఖర్చు పెట్టినవి.. అసంపూర్తిగా ఉన్నవి.. గ త ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. వీటిలో తక్కువ ఖర్చుతో ఎ క్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్ర త్యేక దృష్టి కేంద్రీకరించారు. అటు గోదావరి బేసిన్‌తో పాటు ఇటు కృష్ణా బేసిన్‌లో అర్థాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టుల వివరాలన్నీ ఇరిగేషన్ ఇంజనీర్ల నుంచి ఆరా తీశారు. రైతులకు సాగునీటిని అందించాలంటే ఆయకట్టు భూములకు నీళ్లను పా రించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేండ్లలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్ హౌజులకే పరిమితమయ్యాయి. భారీగా అప్పులు తెచ్చి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించటం తప్ప మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టుకు నీటిని అందించే కా ల్వలు నిర్మించకుండానే వదిలేసింది. అదే తరహాలో గత ప్రభుత్వం చేపట్టిన చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఇటీవల పలు దఫాలుగా ఈ ప్రాజెక్టులపై చర్చించిన ముఖ్యమంత్రి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు, వీలైనంత తొందరగా సాగునీటిని అందించేందుకు వీలున్న ప్రాజెక్టులను చేపడితే రైతులకు మేలు జరుగుతుందని, అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాల ని అధికారులకు సూచించారు. ఇందులో భాగం గా గోదావరి బేసిన్‌లో ఉన్న నీల్వాయి ప్రాజెక్ట్, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్‌ఆర్‌ఎస్‌పి స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని, దాదాపు 48 వే ల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని ఇరిగేషన్ విభాగం అంచనాలు రూపొందించింది. తక్కువ నిధులతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల పనులను వీలైనంత తొందరగా పూర్తి చేపట్టాలని, వచ్చే ఏడాది 2025 మార్చి నాటికి వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు వీలుగా నిర్ణీత గడువు నిర్దేశించుకోవాలని, ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. నీల్వాయి ప్రాజెక్ట్ ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నిర్మల్ జిల్లా, పాలెం వాగుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, ఎస్సారెస్పీ స్టేజీ 2తో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగాం, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుంది.

# పంజాబ్‌లో నీటి కోసం కాల్పులు: నలుగురి మృతి

చండీగఢ్: పొలాలకు నీటిని మళ్లించే విషయంలో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చెలరేగి చివరకు కాల్పులకు దారితీయడంతో నలుగురు వ్యక్తులు మరణించారు. ఈ ఘటన పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లా బటాలాలో ఆదివారం రాత్రి జరిగినట్లు పోలీసులు తెలిపారు. శ్రీహర్‌గోబింద్‌పూర్‌లోని లిఘన్‌వాలా చౌక్ వద్ద రెండు గ్రూపులు ఘర్షణ పడినట్లు వారు చెప్పారు. పరస్పరం జరుపుకున్న కాల్పులలో రెండు గ్రూపులలోని ఇద్దరేసి వ్యక్తుల చొప్పున మరణించారు. ఈ ఘటనలో మరో 8 మంది గాయపడి అమృత్‌సర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి ప్రాణాపాయం లేదని పోలీసులు తెలిపారు. పొలాలకు సాగునీరును అందించే కాల్వ నుంచి నీటిని మళ్లించుకునే విషయంలో మేజర్ సింగ్, అంగ్రేజ్ సింగ్ వర్గాల మధ్య గొడవ జరిగింది. ఒక గ్రూపులో 9 మంది ఉండగా మరో గ్రూపులో నలుగురు వ్యక్తులు ఉన్నారు.ఈ ఘటన గురించి



తెలుసుకున్న వెంటనే పోలీసు బలగాలు హుటాహుటిన గ్రామాన్ని చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చాయి. ఈ ఘటనలో ఎస్‌ఎస్‌ఓ వాహనాన్ని కూడా బుల్లెట్ తాకినట్లు పోలీసులు చెప్పారు.

# డిపాజిట్ దారుల భద్రతే ప్రియదర్శిని బ్యాంక్ లక్ష్యం

### - బ్యాంక్ ఛైర్మన్ బి. చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి

**ఆదోని:** పట్టణంలోని ప్రియదర్శిని బ్యాంక్ ప్రారంభించి 26 సంవత్సరాలు పూర్తయి 27 వ వసంతంలోకి ముందడుగు వేస్తుందని, మా బ్యాంకు డిపాజిట్ దారుల భద్రతే మా ప్రియదర్శిని బ్యాంకు లక్ష్యమని బ్యాంక్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ప్రియదర్శిని బ్యాంక్ 27 వ సర్వసభ్య సమావేశం స్థానిక బ్యాంక్ ఆవరణలో ఆదివారం బ్యాంక్ ఛైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సర్వసభ్య సమావేశంలో పాలకమండలి సభ్యులు,వాటాదారులు,ఖాతాదారులు, బ్యాంక్ సిబ్బంది, శ్రేయుభలాషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిన సర్వసభ్య సమావేశంలో బ్యాంక్ ఛైర్మన్ మాట్లాడుతూ ప్రియదర్శిని బ్యాంక్ ప్రారంభం నాటి నుండి నేటి వరకు దినదినాభివృద్ధి చెందుతూ ఉందని ఇందుకు వాట దారులు ఖాతా దారులు అందిస్తున్న తోడుబాటు అన్నారు. డిపాజిట్ దారుల వారి భద్రతే మా ప్రియదర్శిని బ్యాంకు లక్ష్యమన్నారు. ప్రియదర్శిని బ్యాంక్ ఖాతాదారులకు డిపాజిట్ దారులకు సభ్యులకు వారి అవసరాలకు తగినట్లుగా బ్యాంకు సిబ్బంది సేవలు అందించడం జరుగుతుందన్నారు. అందరి సహాయ సహకారాలతో బ్యాంకు లాభాల బాటలో పయనిస్తుందన్నారు. గత ఏడాది 31మార్చి 23 నాటికి బ్యాంకు స్థూల లాభం 92.11లక్షలు కాగా ఈ ఎడాది కూడా 31 మార్చి 24 వరకు 96.40 లక్షలకు పైబడి లాభాలు రావడం జరిగిందన్నారు. డిపాజిట్ దారుల భద్రతలు దృష్టిలో పెట్టుకుని ముందుగానే డిపాజిట్లు అన్నింటికీ ఇన్సూరెన్స్ చేయడం జరిగిందన్నారు. బ్యాంకు మూలధనం గత ఏడాది కన్నా ఈ ఏడాది 177.21 లక్షలు వచ్చిందన్నారు. భవిష్యత్తులో మూలధనం పెంచుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు. బ్యాంకు రుణ వితరణలో వివిధ పద్ధతులలో 30.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చామని ఇందులో ఇచ్చిన అన్ని రుణాలు అన్ని 99% శాతము భద్రతతో కూడుకున్నవన్నారు. గత ఏడాది 31మార్చి 23 నాటికి బ్యాంక్ డిపాజిట్లు 47.65 లక్షలు కాగా ఈ ఏడాది 31 మార్చ్ 24 సంవత్సరమునకు 53.59 కోట్లు లాభాలు రావడం జరిగిందన్నారు. ఈ ఏడాది బ్యాంకు డివిడెండ్ 9% ఇవ్వడం జరుగతుందని బ్యాంకు ఛైర్మన్ ప్రకటించారు.బ్యాంక్ అభివృద్ధికి అందిస్తున్న పాలక మండలి సభ్యులు వైస్ ఛైర్మన్ లక్ష్మణరావు, డైరెక్టర్లు దీపక్,దశరథ రామరెడ్డి, కవిత అగర్వాల్ ,తో పాటు బ్యాంకు సిబ్బంది ఎటువంటి ఇబ్బంది లేకుండా ఖాతాదారులకు సీఈఓ రమేష్, బ్యాంక్ సిబ్బంది ప్రకాష్ రెడ్డి,ఫరూక్ భాషా, శశిధర్, యువరాజ్,రాణి , నిషార్ అహమద్,నీలకంఠ తదితరులు సేవలందిస్తూ బ్యాంకు పురోగతికి కృషి చేస్తున్నారన్నారు.

# విద్యాశాఖకు సరైన వ్యక్తి మంత్రిగా వచ్చాడని భావిస్తున్నాం!

**– మా బిడ్డల భవిష్యత్తు కాపాడారంటూ తల్లిదండ్రుల భావోద్వేగం – మంత్రి లోకేష్ కు ఆనందభాష్పాలతో విద్యార్థుల కృతజ్ఞతలు**

**అమరావతి:** జాతీయస్థాయి విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన ప్రతిభావంతులైన దివ్యాంగ విద్యార్థులను మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో అభినందించారు. విద్యార్థినీ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పేరుపేరునా పలకరించి వారి మనోభావాలను తెలుసుకున్నారు. మీరుచేసిన సాయానికి జీవితంలో రుణం తీర్చుకోలేమంటూ విద్యార్థులు ఆనంద భాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... మీకు అవకాశం వచ్చినపుడు మరో 10మందికి సాయం చేయాలని సూచించారు. ఎస్ఎంఎస్ ద్వారా లోకేష్ కు సమాచారం అందించిన పృధ్వీ సత్యదేవ్ తండ్రి జయరామ్ మాట్లాడుతూ... మంగళగిరిలో ప్రజాదర్బార్ జరుగుతుందని తెలుసుకుని మా సమస్య తెలియజేసేందుకు మీవద్దకు వద్దామని అనుకున్నా. విద్యార్థుల సమస్యపై లోకేష్ గారిని కలవాల్సిన పనిలేదు, ఎస్ఎంఎస్ చేస్తే చాలని స్నేహితులు చెప్పారు.మెసేజ్ చేసిన అర్థగంటలో స్పందన వచ్చింది, మా బిడ్డకు సీటు కేటాయింపుతో నోట మాటలు రాలేదు. మాకు వ్యవస్థపై నమ్మకం పెరిగింది. సరైన వ్యక్తి విద్యామంత్రిగా వచ్చాడని భావిస్తున్నామని భావోద్వేగానికి గురయ్యారు. తేజిత తల్లి మాట్లాడుతూ.... రిజల్ట్ తర్వాత చాలా డిస్టర్బ్ అయ్యాం, మిమ్మల్ని కలిశాక మా బిడ్డ ముఖంలో ఆనందం చూశాం. మీకు రుణపడి ఉన్నాం, మీకు కృతజ్ఞతలు చెప్పడానికి మా వద్ద మాటలు లేవు. చిన్న విసుగుకూడా లేకుండా అధికారులు స్పందించారు. మేము ఈరోజు ఆనందంగా ఉన్నామంటే మీరు అందించిన సహకారం, కృషే కారణం. మీరు చేసిన సాయాన్ని జీవితంలో మర్చిపోలేం.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com